# నిజం చెపుతాం
Nijam Cheputham
తెలుగు దినపత్రిక

నిజం News Voice of Truth

సూర్యాపేట | ఆదివారం | 30-03-2025 | ఎడిటర్: కాముళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక: 34 | పేజీలు: 4 | వెల: రూ.1/-





కేరళ పాల్ అటవీ ప్రాంతంలో..

# భారీ ఎన్కౌంటర్..

**- 17 మంది నక్సలైట్లు మృతి**

- 25 లక్షల రివార్డు ఉన్న.. జగదీష్ అలియాస్ బుధ్రా మృతి..
- ఏకే47, ఎస్ఎల్ఆర్ , ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, .303 రైఫిల్, రాకెట్ లాంచర్ పేలుడు పదార్థాలను స్వాధీనం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో మార్చి 29 (నిజం న్యూస్) నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో భద్రతా దళాలు భారీ విజయాన్ని సాధించాయి. కేరళపాల్ పోలీస్ స్టేషన్ ప్రాంతం అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో, జీరామ్ వ్యాలీ దాడి నిందితుడు దర్భా డివిజన్ ఇన్‌ఛార్జ్ జగదీష్ అలియాస్ బుధ్రాతో సహా 17 మంది నక్సలైట్లు మృతి వీరిలో అధికంగా మహిళలే చెందారు జగదీష్ తలపై రూ 25 లక్షల రివార్డు ప్రభుత్వం ప్రకటించింది 2023లో సుక్మాలోని అరన్‌పూర్‌ల డి ఆర్ జి జవాన్లపై జరిగిన దాడిలో జగదీష్ అలియాస్ బుధ్రా పాల్గొన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయిఆపరేషన్‌లో, డి ఆర్ జి సిఆర్పి ఎ. ఫ్. సైనికులు. నక్సలైట్ల స్థావరంలోకి ప్రవేశించి చర్యలు చేపట్టారు ఎన్‌కౌంటర్ స్థలం నుండి ఏకే 47, ఎస్ ఎల్ ఆర్ , ఐ ఎన్ ఎస్ ఏ ఎస్ రైఫిల్, .303 రైఫిల్, రాకెట్ లాంచర్ పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌కౌంటర్ తర్వాత, సైనికులు నక్సలైట్ల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు భారీ విజయం సాధించిన సైనికులను నక్సల్ ఆపరేషన్ స్పెషలిస్ట్ డిఐజి కమల్ లోచన్ అభినందించారు వారి ధైర్యసాహసాలను ప్రశంసించారు. నక్సలిజాన్ని నిర్మూలించే దిశగా దీనిని ఒక ముఖ్యమైన అడుగుగా ఆయన అభివర్ణించారు.సుక్మా-దంతేవాడ సరిహద్దు ప్రాంతాల్లో నక్సలైట్ల ఉనికి గురించి సమాచారం ఆధారంగా, డి ఆర్ జి. సిఆర్పిఎఫ్ ల సంయుక్త బృందం ఆపరేషన్ లో పాల్గొన్నారు మరణించిన నక్సలైట్లను గుర్తించే పనిలో ఉన్నారని ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందని ఐజి సుందరరాజ్ పి. తెలిపారు. గాయపడిన నలుగురు సైనికుల పరిస్థితి నిలకడగా ఉందని, వారికి మెరుగైన చికిత్స అందించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని కూడా ఆయన చెప్పారు..



ప్రజా ప్రయోజనాలే ముఖ్యం..

# ఖర్చుకు వెనుకాడవద్దు

- నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లను నిర్మించాలన్న సీఎం
- అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రోడ్లు నిర్మించాలన్న ముఖ్యమంత్రి
- అదనపు భూసేకరణ విషయంలో ఖర్చుకు వెనుకాడవద్దన్న ముఖ్యమంత్రి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి29,(నిజం చెపుతాం) ప్రజా ప్రయోజనాల విషయంలో వ్యయానికి వెనుకాడవద్దని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.**

హైదరాబాద్ రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చేపడుతున్న అనుసంధాన రహదారుల నిర్మాణం, విస్తరణపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నగర ప్రజల అవసరాలకు అనుగుణంగా లింక్ రోడ్లను నిర్మించాలని సూచించారు.హైదరాబాద్ మున్సిపల్ డెవలప్‌మెంట్ అథారిటీ (హెచ్ఎండీఏ) పరిధిలోని 49 రోడ్ల నిర్మాణం, విస్తరణపై ఆయన పలు సూచనలు చేశారు. వివిధ ప్రాంతాల అనుసంధానం, ఆటంకాలు లేని రాకపోకలకు వీలుగా రహదారులు నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అదనపు భూసేకరణ విషయంలో వ్యయానికి వెనుకాడవద్దని, ప్రజాప్రయోజనాలనే దృష్టిలో ఉంచుకోవాలని అన్నారు.

ముస్లిం సామాజిక వర్గానికి ఎక్కువ అవకాశాలు

# ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీయే

- తెలుగు ప్రజలకు ముఖ్యమంత్రి ఉగాది శుభాకాంక్షలు
- ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చిన రేవంత్ రెడ్డి

- కొడంగల్ అభివృద్ధికి ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదు
- చిట్టీ రాసిస్తే చాలు కొడంగల్ వచ్చి పనులు పూర్తి చేస్తానన్న ముఖ్యమంత్రి
- ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడకే వస్తాయని వ్యాఖ్య





హైదరాబాద్,మార్చి29,(నిజం చెపుతాం) కొడంగల్ అభివృద్ధి కోసం ఎవరూ హైదరాబాద్ రావాల్సిన అవసరం లేదని, ఒక లేఖ రాసిస్తే తానే స్వయంగా కొడంగల్‌కు వచ్చి పనులన్నీ పూర్తి చేస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఒక్క సంతకంతో కొడంగల్‌ను వెతుక్కుంటూ అన్నీ అక్కడికే వస్తాయని ఆయన హామీ ఇచ్చారు.కొడంగల్ ప్రజలు వెళ్లి ఎవరినో, ఏదో అడగాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి ఈరోజు తన కొడంగల్ నియోజకవర్గంలో పర్యటించారు. నియోజకవర్గ కేంద్రంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, తనకు పాలించే శక్తిని ప్రసాదించింది కొడంగల్ ప్రజలే అని అన్నారు. కొందరికి అధికారం కోల్పోయినందుకు దుఃఖం ఉండవచ్చని, అలాంటి వారిని పట్టించుకోవద్దని వ్యాఖ్యానించారు. ముస్లిం సామాజిక వర్గానికి ఎక్కువ అవకాశాలు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీయే అని ఆయన గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ పర్యటనలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు.

### రేవంత్ రెడ్డి ఉగాది శుభాకాంక్షలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఉగాది రోజున సన్న బియ్యం పంపిణీని ప్రారంభిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. కొత్త సంవత్సరంలో వర్షాలు సమృద్ధిగా కురవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర

# ప్రభుత్వాలను రద్దు చేశారు

**- ఒకే దేశం ఒకే ఎన్నిక విధానం వైపు ఎన్డీయే సర్కారు మొగ్గు**

- ఇందిరా గాంధీ వల్లే ఈ పరిస్థితి
- తాజాగా ఇదే అంశంపై సదస్సుకు హాజరైన వెంకయ్యనాయుడు
- దాంతో అసెంబ్లీ ఎన్నికల సమయాలు మారిపోయాయని వివరణ
- అంతకుముందు 1967 వరకు జమిలి ఎన్నికలు జరిగాయన్న వెంకయ్య

2



## తెలంగాణలో రికార్డు స్థాయిలో ఆస్తి పన్ను వసూళ్లు

- కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో వన్ టైమ్ సెటిల్మెంట్‌కు అవకాశం
- జీహెచ్ఎంసీ తరహాలో 90 శాతం రాయితీ ఇచ్చిన పురపాలక శాఖ
- వెయ్యి కోట్లు దాటిన ఆస్తి పన్ను

తెలంగాణ రాష్ట్రంలో ఆస్తి పన్ను వసూళ్లు రూ. 1,000 కోట్ల మైలురాయిని దాటాయి. రాష్ట్రంలోని కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో ఆస్తి పన్నుపై ఒకేసారి చెల్లింపునకు (వన్ టైమ్ సెటిల్మెంట్ - ఓటీఎస్) తెలంగాణ ప్రభుత్వం అవకాశం కల్పించింది. పురపాలక శాఖ జీహెచ్ఎంసీ తరహాలో ఆస్తి పన్నుపై వడ్డీలో 90 శాతం రాయితీ ఇవ్వడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో కలిపి ఇప్పటి వరకు రూ. 1,010 కోట్ల మేర ఆస్తి పన్ను వసూలైనట్లు పురపాలక శాఖ వెల్లడించింది. మార్చి 31 నాటికి ఆస్తి పన్ను బకాయిలపై 10 శాతం వడ్డీ చెల్లించిన వారికి ఓటీఎస్ వర్తిస్తుందని పురపాలక శాఖ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. మార్చి 30, 31 తేదీల్లో సెలవు దినాలు అయినప్పటికీ ప్రజలు ఆస్తి పన్ను చెల్లించవచ్చని తెలిపింది.






## హిమాచల్‌తో విద్యుత్ కొనుగోలు ఒప్పందం..

- తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోందన్న భట్టివిక్రమార్క
- తెలంగాణ ప్రజలకు తక్కువ ధరకు విద్యుత్ అందించే అవకాశముంటుందని వెల్లడి
- 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025
- ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ భద్రత పెంపునకు కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సఖుతో సిమ్లాలో సమావేశమైన ఆయన, విద్యుత్ ఒప్పందంపై చర్చించారు. ఈ సందర్భంగా మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తెలంగాణలో విద్యుత్ డిమాండ్ వేగంగా పెరుగుతోన్న నేపథ్యంలో 'తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ-2025' ప్రకారం పర్యావరణ పరిరక్షణకు హిమాచల్ ప్రదేశ్‌తో ఒప్పందం కుదుర్చుకోవడం గొప్ప ముందడుగని అన్నారు. హిమాచల్ ప్రదేశ్ భాగస్వామ్యంతో ఆర్థికంగా లాభదాయకమైన, స్వచ్ఛమైన విద్యుత్‌ను పొందేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. థర్మల్ విద్యుత్‌తో పోలిస్తే జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం తక్కువగా ఉంటుందని, థర్మల్ విద్యుత్ ఉత్పత్తి ఖర్చు ఏటా పెరుగుతుండగా, జల విద్యుత్ ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గుతోందని ఆయన తెలిపారు.

# భువనగిరి మున్సిపాలిటీలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మునిసిపల్ కార్యాలయం ముందు ధర్నా

**- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 29(నిజం చెపుతాం)సిపిఎం పోరుబాటలో భాగంగా భువనగిరి మున్సిపాలిటీలోని వార్డులలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పర్యటనలు చేసి సమస్యలను గుర్తించి సమస్యల పరిష్కారానికై మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కమిషనర్ జి.రామలింగం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ... పట్టణంలో అనేక సమస్యలు ఉన్నాయని సమస్యలు పరిష్కారానికి సిపిఎం పోరుబాట కార్యక్రమం చేపట్టడం జరిగిందని వార్డులలో రోడ్లు,మోరీలు,వీధిలైట్లు సమస్యలు పేర్కొన్నాయని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని హుస్నేనాబాద్ ఇందిరమ్మ కాలనీలో వాటర్ ట్యాంక్ నిర్మాణం చేసి సుమారు నాలుగు సంవత్సరములు అవుతున్న అది నిరుపయోగంగా ఉన్నదని దానిలో నీరు నింపి నల్లాల ద్వారా కాలనీ ప్రజలకు సరఫరా చేయాలని అన్నారు. అర్బన్ కాలనీలో అండర్ డ్రైనేజీలు పూర్తి చేయాలి మౌలిక సదుపాయాలు కల్పించాలని,రోడ్డు వేయాలని పాత వివేరా హోటల్ వెనక భాగంలో ఉన్న కాలనీలో పై భాగమునకు నీటి కోసం మ్యానువల్స్ ఫిట్టింగ్ ఏర్పాటు చేయాలని





సింగన్నగూడెం, ఎల్బీనగర్లో,రాంనగర్, తారకరామా నగర్ లో అండర్ డ్రైనేజీ,రోడ్లను వేయాలని అన్నారు. అలాగే పట్టణంలో హైదరాబాద్ చౌరస్తా దగ్గర ప్రజల సౌకర్యార్థం నిర్మించినటువంటి ఇంటిగ్రేట్ మార్కెట్ భవనం పనులు పూర్తి అయిన ఇంకా ప్రారంభించలేదు కనుక వెంటనే ప్రారంభించాలని అంబేద్కర్ భవనాన్ని కూడా ప్రారంభించాలని సింగన్నగూడెం దగ్గర శాంక్షన్ అయినటువంటి అండర్ పాస్ బ్రిడ్జిని వెంటనే పనులు ప్రారంభించాలని అన్నారు. ఇంటి టాక్సీలు, నల్ల బిల్లులు అపరాధ వడ్డీ రుసుములను మాఫీ చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందని ఈ సమస్యలు పరిష్కారం కాని ఎడల భవిష్యత్తులో పోరాటాల నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యురాలు కల్లూరు నాగమణి,పట్టణ కమిటీ సభ్యుడు వల్దాసు అంజయ్య,దండు గిరి, పట్టణ నాయకులు మాయరాణి,ఎండి.రియాజ్,తాళ్లపల్లి హరీష్,ఎండి.జావిద్, బి నరేష్,తూర్పాటి లింగం గౌటిమంగా,లక్ష్మీబాయి, బండారు నవనీత,బొమ్మలత తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ తనకు నచ్చని రాష్ట్ర ప్రభుత్వాలను రద్దు చేశారని వెల్లడి

ఒకే దేశం ఒకే ఎన్నిక విధానంపై ఎన్డీయే సర్కారు ఆసక్తి చూపిస్తోంది. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంటు ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలన్నది ఈ విధానం ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే దీనిపై మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిషన్ కూడా ఏర్పాటైంది. కోవింద్ కమిషన్ నివేదికను కూడా సమర్పించింది. తాజాగా ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రాముఖ్యత-సవాళ్లు-ప్రభావం పేరిట కర్ణాటక చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో బెంగళూరులో సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలు ఆసక్తికర అంశాలు వెల్లడించారు. 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగాయని, అనంతరం 1967 వరకు దేశమంతా ఒకేసారి ఎన్నికలు జరిగాయని వివరించారు. ఆ తర్వాత ఇందిరాగాంధీ వచ్చాక పరిస్థితి మారిపోయిందని అన్నారు. తనకు నచ్చని రాష్ట్రాల ప్రభుత్వాలను ఇందిరాగాంధీ రద్దు చేయడంతో... అసెంబ్లీ ఎన్నికల సమయాలు మారిపోయాయని వెంకయ్యనాయుడు తెలిపారు. గతంలో జమిలి ఎన్నికలు నిర్వహించింది కాంగ్రెస్ హయాంలోనే అని, మరి కాంగ్రెస్ పార్టీ ఇప్పుడెందుకు జమిలి ఎన్నికలు వద్దంటుందో చెప్పాలని నిలదీశారు.

# వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద పంపిణీ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చి 29(నిజం చెపుతాం)వాసవి క్లబ్ భువనగిరి వారి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ కేంద్రంలో శనివారం రోజు ఈ నెల చివరి వారం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమావాస్య రోజు అని అన్నప్రసాద పంపిణీ ఏర్పాటు చేసి సుమారుగా 250 మందికి అన్న ప్రసాదం అందజేశామని తెలిపారు. వచ్చి ప్రతి ఒక్కరూ అన్నప్రసాదాన్ని ఆనందంగా స్వీకరించినారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షులు బిజ్జాల మహేష్ కుమార్,కోశాధికారి బచ్చు రమేష్ మాజీ అధ్యక్షులు పసుపూనూరి మనోహర్,పాలకుర్తి వేణుమాధవ్,సభ్యులు మార్త సంతోష్ కుమార్,బిజ్జాల మల్లేష్,పొద్దుటూరి శ్యాంసుందర్,బిజ్జాల శ్రీనివాస్,జైన్ రవీందర్ గుప్తా,బింగి వైకుంఠం,బింగి సన్నీ, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

చౌటుప్పల్,మార్చి 29(నిజం చెపుతాం):: చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని 14వ వార్డ్ లో గల వేలకుర్తి గోవింద చారి కి మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసుతో వచ్చిన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 42500/- వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును తాజా మాజీ కౌన్సిలర్ సందగళ్ళ విజయ-సతీష్ గౌడ్ చేతుల మీదగా అందజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు తండ లక్ష్మమ్మ,సప్పిడి యాదమ్మ, విజయ,ధనమ్మ, సరిత,రేణుక,ఝాన్సీ, పారిజాతం,మమత, అండాలు,శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కమిటీ చైర్మన్ గా ఎన్నికైన హరి శంకర్ గౌడ్



ఆలేరు మార్చి 29 (నిజం చెపుతాం) తెలంగాణ బీసీ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ గా కమిటీ చైర్మన్ గా సుధగాని హరి శంకర్ గౌడ్ శుక్రవారం నాడు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శర్బనాపురం మాజీ ఉపసర్పంచ్ గడ్డమీది నరేష్ వారికి శుభాకాంక్షలు తెలియజేసి,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ కులాలు ఎంపిక చేయడం తెలంగాణలో బీసీ ఉద్యమం బలోపేతం అవుతుందన్నారు.బీసీ నేతలు బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు అంతా ఐక్యంగా ముందుకు సాగాలన్నారు.బీసీ వాదాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నీ కలిసిన మునుగోడు కాంగ్రెస్ నాయకులు





మునుగోడు మార్చ్ 29 (నిజం న్యూస్): ఇటీవల ఎమ్మెల్యేల కోటాల ఎమ్మెల్సీగా ఎన్నికైన నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఎమ్మెల్సీ నిమర్యాదపూర్వకంగా కలిసి,శాలువాతో ఘనంగా సత్కరించి వారికీ శుభాకాంక్షలు తెలియజేసిన మునుగోడు మాజీ ఎంపీపీ లిపోలగోని సత్యం,కాంగ్రెస్ సీనియర్ నాయకులు లినన్నూరి విష్ణువర్ధన్ రెడ్డి,మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడులిభీమనపల్లి సైదులు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లిపాల్వాయి చెన్నారెడ్డి, కాంగ్రెస్ మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న మాజీ సర్పంచ్ నకిరేకంటి యాదయ్య, ఆరెళ్ళ సైదులు, బొల్లం మహేష్, తదితరులు పాల్గొన్నారు...

# ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలి

**- చౌటుప్ప ల మండలాన్ని కరువు మండలముగా ప్రకటించాలి**
**- చౌటుప్పల మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి సాగు త్రాగునీరు అందించాలి**
**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి ఎండి జాంగిర్**





చౌటుప్పల్,మార్చి 29(నిజం చెపుతాం):ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్థానిక సమస్యలను పరిష్కరించాలని, చౌటుప్పల్ మండలానికి బస్వాపురం రిజర్వాయర్ నుంచి రైతులను,ప్రజలను ఆదుకోని,తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ప్రకటించి నిధులు కేటాయించాలి. చౌటుప్పల్ మండలాన్ని కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జాంగిర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం పోరుబాట కార్యక్రమాల్లో భాగంగా ఆర్డీవో కార్యాలయం ముందు మహాధర్నా నిర్వహించి,ఆర్డిఓ వి.శేఖర్ రెడ్డికి పలు డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు.ఈ సందర్భంగా జాహంగిర్ మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు,ఇంటి స్థలాలు,ఇందిరమ్మ ఇండ్లు,రెట్టింపు పెన్షన్,ప్రతినెలా ప్రతి మహిళకు 2500/- రూపాయలు,ఇంటర్ పైబడిన విద్యార్థినిలకు స్కూటీలు,రైతు భరోసా,రెండు లక్షల రుణమాఫీ వెంటనే అమలు చేయాలని అన్నారు. చౌటుప్పల్ మండలంలో ని లవణి పట్టాలు,పట్టా భూములు ధరణి నిషేధం జాబితాలో ఉన్నందున రైతులు చాలా ఇబ్బంది గురవుతున్నారు. రైతులకు ఈ సమస్య తక్షణమే పరిష్కరించాలి మందోళ్ల గూడెం గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెం(458)(327)(289) మందోళ్ల గూడెం,సింగరయ చెరువు గ్రామాలకు సంబంధించిన నిరుపేద రైతుల భూ సమస్య పరిష్కరించి పాస్ బుక్కులు ఇవ్వాలని కోరారు. చౌటుప్పల్ లో ఉన్న 100 పడకల హాస్పిటల్ ను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. మండలానికి సాగు త్రాగు నీరు పాలమూరు రంగారెడ్డి గోదావరి కృష్ణ జలాలను అందించాలని, ఫిలాయిపల్లి కాల్వ నుండి పిల్ల కాలువల ద్వారా చెరువులు, కుంటలు నింపి,ఎండిన పంటలకు నష్ట పరిహారం ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి కనీసం మద్దతు ధర కల్పించి, కింటాలుకు వరి ధాన్యానికి రూ,500 బోనస్ ఇవ్వాలన్నారు. రైతులందరికీ రెండు లక్షల పైనున్న రుణమాఫీ చేయాలని జాతీయ గ్రామీణఉపాధి పథకంలో పని కోరిన అందరికీ పని కల్పించాలన్నారు. రోజుకు ఎనిమిది వందలు దినసరి కూలీ ఇవ్వాలని అరులైన పేదలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సంవత్సరానికి 12,000 ఇచ్చి, అరులైన పేదలందరికీ ఆసరా పింఛన్లు,రేషన్ కార్డులు,రాజీవ్ వికాస్ పథకం మంజూరు చేయాలన్నారు. గ్రామాలలో మంచినీరు,కరెంట్ సమస్యలు,అండర్ డ్రైనేజీ,సిసి రోడ్ల నిర్మాణం,మౌలిక వసతులు కల్పించాలాన్నారు. ప్రజా పంపిణీ ద్వారా 14 రకాల నిత్య నిత్యవసర వస్తువులను అందించి,మధిర తండాలలో నూతన రేషన్ షాపులను ప్రారంభించాలని కోరారు.స్థానిక పరిశ్రమలలో వెదజల్లే వ్యర్థాలను,వాయు కాలుష్యాన్ని అరికట్టాలని,స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. గతంలో లేఔట్ 10% భూములు గ్రామపంచాయతీకి రిజిస్ట్రేషన్ చేసి,గ్రామకంఠం ప్రభుత్వ భూములను అన్యాకాంతం కాకుండా కాపాడాలన్నారు.పై సమస్యలన్నీయు సిపిఎం పోరు యాత్ర ద్వార గుర్తించిన స్థానిక సమస్యలు మహాధర్నా ద్వారా సమస్యలన్నీటిని వెంటనే పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి,సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్,జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాష,రాగిరి కిష్టయ్య,మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి,తడక మోహన్,చింతల సుదర్శన్,బోయ యాదయ్య,మండల కమిటీ సభ్యులు కొండే శ్రీశైలం,పొట్ట శ్రీను, పల్లె మధు కృష్ణ,బోదాసు వెంకటేష్, ఆదిమూలం నందీశ్వర్,మీసాల శీను కొంతం సుశీల, రోడ్డ సోని,చెరుకు లక్ష్మమ్మ,రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు చిరిక అలివేలు,కార్యదర్శి లు రత్నం శ్రీకాంత్, గండని మహేష్, జక్కిడి రమణారెడ్డి, కంచర్ల రాజు,నేరేడు మహేష్, రాజు,షావుకారి,కంచర్ల రాజు,బాలగోని బాలరాజు,గంగిడి శ్రీనివాస్ రెడ్డి ఇటబోయిన శేఖర్,కొంతం శ్రీనివాస్ రెడ్డి,పల్లె శివకుమార్, జంగిలి కృష్ణ,ఎలుక రాజు, యాదగిరి,యాట బాలరాజ్,యాట అశోక్,లక్ష్మారెడ్డి, చప్పిడి భూపాల్ రెడ్డి,జంగిలి మహేష్,జంగిలి సాయి,నీల రవికుమార్,మంద బుచ్చిరెడ్డి,మానే కుమార్,కొండే అంజయ్య,డివైఎఫ్ఐ సుజిత్,ఎస్ఎఫ్ఐ శ్రీను,రాపోలు పద్మ, ఎలక రాజు,సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ లో ఘనంగా తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం

**- పార్టీ జెండాను ఆవిష్కరించిన జిల్లా పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి**





చౌటుప్పల్,మార్చి 29(నిజం చెపుతాం):చౌటుప్పల్ మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ జెండాను భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు కుందారపు కృష్ణమాచారి ఆవిష్కరించారు. అనంతరం కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహనికి పూలమాలవేసి నివాళు లర్పించారు. తెలుగుదేశం పార్టీ 43వ వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కేకులు కట్ చేసి స్వీట్లను పంచి పెట్టారు.సభా అధ్యక్షులుగా మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్,చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న కృష్ణమా చారి మాట్లాడుతూ 1982 మార్చి 29వ తేదీన తెలుగువారి ఆత్మగౌరవం కోసం స్వర్గీయ నందమూరి తారక రామారావు చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ నిర్మాణము జరిగిందన్నారు. తెలుగుదేశం పార్టీ 9 నెలలోనే ప్రభుత్వంలోకి తీసుకొచ్చిన ఘనత అన్న ఎన్టీ రామారావుదని. తెలుగుదేశం పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని కొనియాడినారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను ఎన్నికల్లో అభ్యర్థులుగా నిలబెట్టి గెలిపించుకోవాలని కోరారు.అనంతరము ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్యగారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో సభ్యత్వ పెద్ద ఎత్తున చేపించిన కార్యకర్తలను నాయకులను అభినందించారు. మునుగోడు నియోజకవర్గం భువనగిరి పార్లమెంట్ లో సభ్యత్వ నమోదు రెండవ స్థానంలో నిలిచిందని,అలాగే తెలంగాణ రాష్ట్రంలో నియోజకవర్గాల్లో 19వ స్థానంలో దక్కించుకున్నదన్నారు.కావున ప్రతి ఒక్క కార్యకర్తలకు మనస్పూర్తిగా మరొకసారి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నల్ల పర్వతాలు యాదవ్,వర్కాల వెంకటేష్ గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, మారగోని అశోక్ గౌడ్,ఎట్ల రామిరెడ్డి,తడక కోటేశ్వర్,గుర్రం నరసింహ,నూనె వెంకటేశం,ఉపేంద్ర చారి,ముత్యాల పాపిరెడ్డి,యాట వెంకటేశం,సింగిరెడ్డి సురేందర్ రెడ్డి,బోసి నరసింహ,దాచేపల్లి శ్రీమన్నారాయణ, గుర్రం యాదగిరి,ఆకుల శంకరయ్య,ఎర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన జై శ్రీరామ్ ఫౌండేషన్



రాజపేట,మార్చి29(నిజంచెపుతాం)రాజపేట మండల కేంద్రానికి చెందిన నరిశెట్టి కరుణ మరణించగా వారి కుటుంబ సభ్యులను శనివారం జై శ్రీరామ్ ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి,రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లోబీజేపీ జిల్లా అధ్యక్షుడు ఉట్కూరి అశోక్ గౌడ్,దాచేపల్లి శ్రీనివాస్, బెడిద కృష్ణ,అంకతి భాస్కర్,దిడ్డి నర్సింలు,చింతం వేణు, కుంట కర్ణాకర్ మరియు ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# రఘునాథపురంలో పౌర హక్కుల దినోత్సవం




రాజపేట,మార్చి29(నిజంచెపుతాం) రాజపేట మండలం రఘునాథపురం గ్రామంలో శనివారం అధికారులు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహులు, ఏఎస్ఐ ప్రకాష్ పౌర హక్కుల పై అవగాహన కల్పించారు. రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చల్లూరు చిన్న పోచయ్య, కలకుంట్ల ఉప్పలయ్య, పోచయ్య, డొంకెన భాస్కర్, సంపత్, రామచంద్రం,కరుణాకర్,బాలస్వామి, శాగ రాజీవ్,జంగ ప్రశాంత్,కలకుంట్ల సతీష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వేతనాలు మహాప్రభో అంటున్న 1962 సిబ్బంది

**- జీతాలు రాక ఇబ్బందుల్లో సంచార వైద్య వాహన సిబ్బంది**
**- జిల్లాలో 3 వాహనాలు, 10 మంది సిబ్బంది**
**- వేతనాలు విడుదల చేయాలని వేడుకోలు**

కొత్తగూడ మండల రిపోర్టర్ మార్చి 29(నిజం చెపుతాం న్యూస్ )పాడి సంపద పరిరక్షణ కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 1962 సంచార పశు వైద్య వాహనాల్లో విధులు నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బందికి గత నాలుగు నెలలుగా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారు. అరకొర జీతాలు కూడా నెలనెలా అందకపోవడంతో సిబ్బంది అప్పులు చేసి కుటుంబాలను పోషించుకుంటున్నారు. గత ప్రభుత్వం 2017లో పశువులకు వైద్య సేవలందించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 100 వాహనాలు ఏర్పాటు చేసింది. అందులో మహబూబాబాద్ జిల్లాకు 3 మంజూరు చేసింది. ఒక్కో వాహనంలో వైద్యునితో పాటు మరో ముగ్గురు సిబ్బంది పని చేస్తున్నారు. 1962 సంచార పశు వైద్య వాహనం ద్వారా పశువులకు సకాలంలో వైద్య సేవలందడంతో గ్రామాలలో పశు మరణాలు తగ్గుముఖం పట్టాయి.ప్రభుత్వం గతేడాది నుంచి 1962 వాహనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో మందుల కొరత ఏర్పడింది. ఉన్న మందులతో సిబ్బంది పశువులకు వైద్య సేవలందిస్తున్నారు. ప్రభుత్వం 1962 వాహనాల బలోపేతానికి నిధులు మంజూరు చేసి మందుల కొరతను నివారించాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం స్పందించి సక్రమంగా వేతనాలు చెల్లించాలని 1962 వాహన సిబ్బంది కోరుతున్నారు.

# వరి బోనస్ డబ్బులు చెల్లించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న మండల రైతాంగం

**- చిటమట రఘు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏటూరునాగారం.**



ఏటూరునాగారం(ములుగు)మార్చి29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఈ సందర్బంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి రైతుల ఖాతాల వరి బోనస్ డబ్బులను చెల్లించిందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు మాకు తెలిపిన సమాచారం మేరకు ఏటూరునాగారం మండల కేంద్రంలోని ప్రతి ఒక్క రైతు వారి ఖాతాలు చెక్ చేసుకోవాలని సూచించారు. ఏ ఒక్క రైతుకు పెండింగ్ కూడా లేదని తెలపడం జరుగుతుందని అన్నారు. రైతుల పక్షపాతి ఎన్నటికీ కాంగ్రెస్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం వరి బోనస్ పథకాన్ని ప్రారంభించి, రైతుల ఖాతాలో నిధులు జమ చేసి విజయవంతంగా పథకం అమలవుతుందని సంతోషం వ్యక్తం చేశారు అదేవిధంగా ఈ వరి బోనస్ పథకం ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని, వ్యవసాయ రంగంలో పెట్టుబడిని ప్రోత్సహిస్తుందని, మరొకసారి రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు..

**- రంజాన్ సోదరబావని పెంపొందిస్తుంది- తహశీల్దార్ అంబటి ఆంజనేయులు**

డిండి మార్చి 29, నిజం చేపుతాం న్యూస్.డిండి పట్టణ కేంద్రంలోని మైనారిటీ షాధిఖానలో రాష్ట ప్రభుత్వం తరుపున దేవరకొండ శాసనసబ్యులు నేనవత్ బాలు నాయక్ గారి ఆద్వర్యంలో నేడు ఇఫ్తార్ ఏ దావత్ కార్యక్రమమునకు విచ్చేసిన డిండి మండల తహశీల్దార్ అంబటి ఆంజనేయులు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తహశీల్దార్ ఆంజనేయులు మాట్లాడుతూ... పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు నిష్టతో కఠిన ఉపవాసాన్ని ఆచరిస్తారని పేర్కొన్నారు. ఈ రంజాన్ మాసం సమాజంలో సామరస్యాన్ని, సంతోషాన్ని, సౌభ్రాతృత్వాన్ని పెంపొదిస్తుందని తెలిపారు.కులమతాలకు అతీతంగా పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడంజరిగిందని తెలియజేశారు. విచ్చేసిన ముస్లిం సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. డిండి మండల కాంగ్రెస్ పార్టీ మైనారిటీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ డిండి మండలములోని కుల మత భేదాలు లేకుండా హిందూ ముస్లిం భాయి భాయి గా ఐక్యమత్యముతో ఉంటారని, ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి సంక్షేమం కొరకు ప్రభుత్వం తోడ్పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిండి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు, గద్దమీది సాయి, డిండి మైనారిటీ కమిటీ చైర్మన్ షేఖ్ ఉమర్, ఖాయ్యూమ్, అబ్దుల్ కలీమ్, రషీద్, సొహెల్, అవెజ్, షబ్బీర్,ఇస్మాయిల్, నజీర్, జవ్వద్, ప్రభుత్వ అధికారులు, రాజకీయ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








# ఏజెన్సీ ఏరియాలకు అన్యాయం చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు



గార్ల, మార్చి 29, నిజం న్యూస్:- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఏజెన్సీ ఏరియాలకు సాగు త్రాగు నీళ్లు ఉన్న చోట నీళ్లు లేకుండా స్వార్థంతో ఉన్నత వర్గాలకు ఉపయోగపడే వాళ్లకు నీళ్ల సౌకర్యం కల్పించి తీరని అన్యాయం చేశారని గార్ల మండల, అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశంలో తెలిపారు.సీతారామా ప్రాజెక్టు రీడిజైన్ లో జరిగిన భారీ అవినీతి, అక్రమాలపై న్యాయ విచారణ జరిపించాలని సీతారామ ప్రాజెక్టు ద్వారా ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజక వర్గాలకు సాగు, తాగునీరు ఇవ్వాలని తెలంగాణ విద్యావంతుల వేదిక నిర్వహించడం,జరిగింది. సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ పేరుతో జరిగిన అవినీతి అక్రమాలపై, విశ్వ సమాజ వ్యవస్థాపకులు విశ్వ జంపాల అధ్యక్షతన, పలు పార్టీల, ప్రజాసంఘాల నేతలు పాల్గొని ప్రసంగిస్తూ 2016లో రోల్లపాడులో శంకుస్థాపన చేసిన సీతారామ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో ప్రతిపాదిత ప్రాజెక్టు నమునా మొత్తాన్ని మార్చేసి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతాలకు తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సీతారామ ప్రాజెక్టు ప్రతిపాదిత నమూనాను మార్చేసి రీడిజన్ పేరుతో సీతారామ ప్రాజెక్టు ద్వారా వస్తున్న గోదావరి జలాలను నాగార్జునసాగర్ ఆయకట్టుగా ఉన్నటువంటి పాలేరు, ఖమ్మం, వైరా, కల్లూరు, సత్తుపల్లి ప్రాంతాలకు తరలించకపోవడం తీరని అన్యాయం, అని ద్రోహానికి పాల్పడ్డారని అన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఉమ్మడి సరిహద్దుగా ఉన్న ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతాలకు త్రాగు సాగునీరు అందించేందుకు గత ప్రభుత్వంలో రోళ్ళపాడు వద్ద సీతారామ ప్రాజెక్టుకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేయగా ఆ ప్రాజెక్టు నమూనాను పూర్తిగా మార్చేసి పుష్కలంగా పంటలు పండుతున్న ప్రాంతాలకు గోదావరి జలాలను సీతారామ ప్రాజెక్టు ద్వారా తరలిస్తూ ఇల్లందు ఏజెన్సీ ప్రాంతాలకు చుక్క నీరు ఇవ్వకుండా అన్యాయం చేయడం తగదన్నారు. సీతారామ ప్రాజెక్టు అసలు ప్రతిపాదనను మార్చేసి అవినీతి అక్రమాలకు పాల్పడి నీళ్లను తరలించకపోతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మంత్రివర్గం నుండి తొలగించాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ తో జరిగిన అవినీతి అక్రమాలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయవిచాలన జరిపించాలని వక్తలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2016లో శంకుస్థాపన చేసిన రోల్లపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల ప్రజలకు త్రాగు సాగునీరు అందించాలని లేనియెడల అన్ని రాజకీయ పార్టీలతో ప్రజాసంఘాలతో కుల సంఘాలతో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు కట్టే బోయిన శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కందునూరి శ్రీనివాస్, బిఆర్ఎస్ గార్ల మండల అధ్యక్షులు మాజీ సర్పంచ్ గంగావత్ లక్ష్మణ్ నాయక్, బహుజన సాహిత్య వేదిక జిల్లా అధ్యక్షులు వజ్రం నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు గిన్నారపు మురళి తారక రామారావు, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గార్ల మండల కార్యదర్శి గూగులోతు సక్రు, సిపిఎం మండల కార్యదర్శి అలవాల సత్యవతి, టిడిపి మండల నాయకులు కత్తి సత్యం, శివాజీ, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు అలువాల రామకృష్ణ, రాంపురం మాజీ సర్పంచ్ భానోత్ రవి, ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షులు దూడపంగు శ్రీనివాస్, కళాకారులు ఇమ్మడి వెంకన్న, ఎస్ నాగరాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు దేశపాక మురళి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# మా భూములు మాకు అప్పగించాలని కలెక్టర్‌కి వినతి

జయశంకర్ భూపాలపల్లి, మహదేవపూర్ (నిజం చెపుతాం) మార్చి 29: భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు రైతులు, మా భూములు మాకు అప్పగించాలని భూపాలపల్లి కలెక్టర్ కి మొర పెట్టుకున్నారు. పూర్తి వివరాల ప్రకారం..హాబీసీ కులానికి చెందిన భామర రాజేందర్ తండ్రి శంకర సింగ్, బీసీ (బొందిలి) కులానికి చెందిన వ్యక్తి, చల్లగరిగే గ్రామం చిట్యాల మండలం 20 సంవత్సరాల క్రితం వలస వచ్చి మోటార్ రిపేరింగ్ షాపు ఏర్పాటు చేసుకొని షాపు నడుపుచున్నాడు. గత ఐదు సంవత్సరాల నుంచి అక్రమంగా అడ్డదారిలో ఎస్టి కులానికి చెందిన కుల ధ్రువీకరణ పత్రం సంపాదించుకున్నాడని, దానిని అడ్డుపెట్టుకొని తమను ఎదిరించిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నాడని అన్నారు. తమ భూములను కబ్జాలు చేస్తూ మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నాడు. ఇదేమి అని అడుగుతే తమపై దాడికి పాల్పడుతున్నాడని, తిరిగి తమ పైనే కేసులు నమోదు చేస్తున్నాడని వాపోయారు.హొతమ భూములను అన్యాయంగా అక్రమం చేసుకుని, నకిలీ ఎస్టీ కుల ధ్రువీకరణ పత్ర%శీ% ను అడ్డుపెట్టుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, రాజేందర్ సింగ్ యొక్క కుల ధ్రువీకరణ పత్రాన్ని రద్దుపరిచి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, అన్యాయంగా ఆక్రమించుకున్న తమ భూములను తిరిగి తమకు అప్పగించి న్యాయం చేయాలని, ఆరుట్ల వెంకటేశ్వరచారి, బాడ్సే రాజబాబు, అడుప లక్ష్మీనారాయణ, పోత వెంకటస్వామి, పోత నరేష్, పోత రాజబాబు ల సమస్య పరిష్కరించాలంటూ కలెక్టర్ రాహుల్ శర్మ కు విన్నవించుకున్నారు.



# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు సరైన వసతులు కల్పించాలి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్**



తొర్రూరు మార్చి 29(నిజం చెప్పుతాం)ఉపాధి హామీ పనుల దగ్గర కూలీలకు సరైన వసతులు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి యాకుబ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం అమ్మాపురం గ్రామంలో పని ప్రదేశాల్లో వారు పర్యటించి, పనుల దగ్గర సౌకర్యాలను పరిశీలించిన అనంతరం యాకూబ్ మాట్లాడుతూ.. గ్రామాలలో కూలీలకు పని లేని సమయంలో ఉపాధి హామీ పనులను వేగవతం చేసి వలసలను అరికట్టే అందుకు కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తుందని, జాబు కార్డులను ఏరివేసే చర్యలను చేపట్టి గ్రామాల్లో కూలీలను పనికి దూరం కుట్రలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర బడ్జెట్లో నిధులకు కోత విధించడన్ని వ్యతిరేకించారు. పని ప్రదేశాల్లో ఎస్ఎంఎస్ పంపడం ఉదయం నుంచి సాయంత్రం వరకు పనులు చేయాలని నిబంధన విధించడం సరి అయింది కాదని అన్నారు. పని ప్రదేశాల్లో కూలీలకు మంచినీళ్లు, నీడ, పిల్లల కోసం ఆయాలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. ప్రమాదాలు జరిగిన వెంటనే ప్రధమ చికిత్స చేయడానికి మెడికల్ కిట్లను అందుబాటులో ఉంచాలని, పనిచేయడానికి గడ్డపార, పారా అనేక పనిముట్లను ప్రభుత్వమే అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బిజెపి ప్రభుత్వం నిధులలో కోత విధించడమె కాకుండా, కూలీలకు సదుపాయాలు లేకుండా చేసిందని ప్రభుత్వాన్ని విమర్శించారు. వేతనాలు చాలా దారుణంగా పడిపోయాయని 100 నుంచి 150 రూపాయలకి మించి కూలీలకు అందని పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ పథకంలో పనులు గిట్టుబాటు లేదని భావన తీసుకొచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉపాధి హామీ పథకానికి ఏటా కేటాయింపులు తగ్గించడమే నిదర్శనం అని.. ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కూలీలకు సరైన వేతనం సరైన సౌకర్యాలు కల్పించాలని సకాలంలో బిల్లులు చెల్లించాలని లేనియెడల వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మికులు అరుణ, వెంకన్న, సుధాకర్, వెంకటమ్మ, సాయిలు, అలివేల, బొల్లం బొందమ్మ, రాజమ్మ, విజయ, కిన్నెర నరసమ్మ, సత్తెమ్మ, కడెం వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు నాయకుడికి టి.ఎస్. జే.యూ పరామర్శ.



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) మార్చి 29: భూపాలపల్లి జిల్లా టీ.ఎస్.జే.యూ మీడియా ఇన్చార్జి కార్కురి సతీష్ ఇటీవల ప్రమాదవశాత్తు కోతుల దాడిలో గాయపడ్డాడు. విషయం తెలుకున్న టీ.ఎస్.జే.యూ నాయకులు శనివారం సతీష్ ను పరామర్శించారు.ప్రమాదం జరిగిన తీరును ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాక్షించారు. శనివారం నాటి కార్యక్రమంలో టీ.ఎస్. జే.యూ రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్,ప్రధాన కార్యదర్శి దొమ్మాటి రవీందర్,జిల్లా ఉపాధ్యక్షులు గట్టు రవీందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## బాధితురాలికి స్నేహితుల ఆర్థిక సాయం

**- అభినందించిన గురువు కాసుల రవికుమార్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 29(నిజం చెపుతాం న్యూస్ )దురదృష్టవశాత్తు భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న స్నేహితురాలికి అండగా మేమున్నామంటూ తన చిన్ననాటి స్నేహితులు ముందుకు వచ్చారు. బాధితురాలు మ్రి స్వాతి మరియు తన ఇద్దరు ఆడపిల్లల భవిష్యత్తు కోసం పదవ తరగతి స్నేహితులు 50,000/-(యాభై వేల) రూపాయలను అందించారు. ముందు ముందు వీలైన సహకారం అందిస్తామని వారు తెలిపారు. తమ విద్యార్థులు జాయిన్ హ్యాండ్స్ ఫౌండేషన్ గా ఏర్పడి చక్కటి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు వారి కాసుల రవికుమార్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండం రంజిత్, మనోజ్ కుమార్, నాగరాజు, తొగరు రాజులు పాల్గొన్నారు.

## యువత సన్మార్గంలోకి వెళ్లాలి



**- ప్రభుత్వ బాలుర హైస్కూల్లో వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో హరిజెంటల్ బార్ ప్రారంభోత్సవంలో సీఐ దేవేందర్ హితవు.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 29,( నిజం న్యూస్)నేడున్న పరిస్థితుల్లో యువతను సన్మార్గంలో నడపడానికి స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్స్ కృషి చేయాలని అందుకు పోలీస్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని మానుకోట పట్టణ సిఐ పెండ్యాల దేవేందర్ తెలిపారు. శనివారం జూనియర్ కాలేజీ వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో హై స్కూల్ ప్రాంగణంలో హరిజెంటల్ బార్, పారాలాల్ బార్స్ సిఐ దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ దేవేందర్ మాట్లాడుతూ, సమాజంలో యువత అనేక రకాల పక్కదారులు పడుతున్నారని వారిని సన్మార్గంలో పెట్టడానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. మత్తుమందులు, గంజాయి, తాగుడు లాంటి వ్యసనాలకు గురికాకుండా యువతను సన్మార్గంలో నడపడానికి క్రీడలు బాగా ఉపయోగపడతాయని ఈ సందర్భంగా అన్నారు. యువతను క్రీడల వైపు సామాజిక అవగాహన కార్యక్రమాల వైపు మళ్లించడం కోసం స్వచ్ఛంద సంస్థలు వాకరు అసోసియేషన్స్ కృషి చేయాలని ఆయనే అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు క్రీడాభివృద్ధికి మేమెంతగాడు సహకరిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. వాకర్స్ కాఫీ క్లబ్ ఆధ్వర్యంలో యువత ఉపయోగపడే ఇలాంటి క్రీడా పరికరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాకర్ బి.రవీంద్ర గుప్తా, బాలుర హై స్కూల్ ఇంచార్జ్ కే.వాసుదేవ్, మున్సిపల్ అధికారి సత్యనారాయణ, వాకర్స్ కాఫీ క్లబ్ నిర్వాహకులు పరకాల రవీందర్ రెడ్డి ,వంగా రామన్న గౌడ్,చౌడవరపు సుధాకర్, డాక్టర్. బి. వీరన్న, బవిరిశెట్టి నాగేశ్వరరావు, బోనగిరి గంగాధర్, ఎర్రబెల్లి దేవేందర్ రావు, ఆకుల రాజు, శ్రీకాంత్, ముల్లంగి మోహన్ రెడ్డి, మాలె కాలీనాథ్, హేమచందర్, చిదిరాల శరత్ కుమార్, ఆరీఫ్, నరెడ్ల రమేశ్, ఆఅన్వేష్ రెడ్డి, ఆల్టెక్ రమేశ్, మల్లం రామన్న, పరికిపండ్ల అశోక్, ఆకుల శ్రీకాంత్, ఎస్. రఘు, మిత్ర, ఉషోదయ, బాస్కెట్ బాల్ వాకర్స్ అసోసియేషన్ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు








**- అలరించిన చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు**

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 29(నిజం చెపుతాం న్యూస్)నర్సంపేట మండలంలోని ఇటుకాలపల్లి ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి కొర్ర సారయ్య హాజరయ్యారు. జెడ్పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల నివేదికను సీనియర్ ఉపాధ్యాయులు జీ.కిరణ్ సమర్పించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తెలంగాణ జాగృతి కళాకారులు నెల్లుట్ల సుమన్ టీం కల్చరల్, ఫోక్, సినిమా సాంగ్స్ తో కార్యక్రమాన్ని రసవత్తరంగా కొనసాగించారు. మిమిక్రీ ఆర్టిస్ట్ బొమ్మ శ్రీనివాస్ మిమిక్రీతో ఆకట్టుకున్నారు. మార్షల్ ఆర్ట్స్ లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఇటుకాలపల్లి జెడ్పిఎస్ఎస్ పాఠశాల పీ.ఎం శ్రీ పథకంలో ఎన్నిక కావడం పట్ల మండల విద్యాశాఖ అధికారి సారయ్య సంతోషం వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యా బోధన చేస్తున్నట్లు పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని ప్రశంసించారు. జెడ్పిఎస్ఎస్ ఇటుకాలపల్లి పాఠశాల మొదటి బ్యాచ్ టాపర్ నాంపల్లి మురళీధర్ పాఠశాలతో తనకున్న అనుభవాలను పంచుకున్నారు. ఇరవై ఏండ్ల కిందట ప్రభుత్వ పాఠశాల వసతులతో పోల్చితే ప్రస్తుతం చాలా మెరుగైనట్లు తెలిపారు. అప్పట్లో సిబ్బంది కొరతతో ఒక టీచర్ రెండు సబ్జెక్ట్స్ చెప్పే పరిస్థితి ఉండేదన్నారు. ప్రస్తుతం నిష్ణాతులైన బోధన సిబ్బంది ఉన్నట్లు గుర్తు చేశారు. మన ఊరు మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాల వంటి పలు పథకాలతో పాఠశాల స్వరూపం మారిపోయిందన్నారు. తరగతి గదుల్లో నూతన బెంచీలు, కంప్యూటర్ ల్యాబ్, తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్ సహా పలు మౌళిక వసతులు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ మహేశ్వరి, కొన్కటి. గణేష్ (స్థల దాత), మేర్గు, శ్రీనివాస్, సున్నపు.కొమ్మాలు, కట్ల, సుధాకర్, భూక్య, వీరన్న, జమాండ్ల, చంద్రమౌళి, తాళ్ళ పెల్లి, అశోక్, బోరగాని కృష్ణ, బొడిగే వినయ్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మంగ్య, శ్రీనివాస్, డీ. రవీందర్, హార్జ్య, కిరణ్, ఏ. రవీందర్, కల్పనాదేవి, నాజ్ ఫాతిమీ, డానియల్ పాల్, సుధాకర్, ప్రతాప్, రఘుపతి, ప్రభాకర్, వెంకటయ్య, ఆండాళు, అరుణ, చందన, శ్రీలత, శ్రీనివాస్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో బీసీ బిల్లు పెట్టాలని ఛలో ఢిల్లీ కరపత్రాల ఆవిష్కరణ

**- హాలో బీసీ... ఛలో ఢిల్లీ... ఏప్రిల్ 2న జరిగే బీసీల పోరు గర్జన కరపత్ర కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 29(నిజం చెపుతాం న్యూస్ ) హాలో బిసి ఛలో ఢిల్లీ మేము ఎంతో మాకు అంత దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను 42% శాతానికి పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇప్పుడు జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లోనే ప్రవేశపెట్టి బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. వచ్చేనెల ఏప్రిల్ 2న బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2వ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర జరిగే బీసీల పోరు గర్జన కరపత్రాలను నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్లపై చేసిన చట్టాన్ని కేంద్రం ఆమోదించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిస్థితి అమ్మ పెట్టదు అడుక్కు తననివ్వదు అన్నట్టు ఉన్నదని కేంద్రం బీసీల లెక్కలు తీయదు రాష్ట్రాలు చేసిన లెక్కలకు ఆమోదం తెలుపదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలు చేసిన పోరాటం మూలంగా కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర కులగణన చేసి బీసీలు 56 శాతంగా ఉన్నట్టు లెక్కలు తేల్చారు. ఈ లెక్కల ప్రకారం బీసీ రిజర్వేషన్లు జనాభా దామాషా ప్రకారం 56 శాతం విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో పెంచాలని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేసి కేంద్రానికి పంపించడం జరిగిందని తెలిపారు. బిజెపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీల చట్టాన్ని పార్లమెంటులో ఆమోదింప చేసి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ చేర్చి ఆమోదం అమలు చేయాలని సూచించారు. దేశంలో బీసీ ప్రధాని ఉన్న బీసీలకు అన్యాయమే జరుగుతుందని నరేంద్ర మోడీ 11 ఏళ్ల పాలనలో కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టలేదని, కేంద్ర బడ్జెట్లో నిధులు పెంచలేదని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచలేదని, చట్ట సభలలో బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించలేదని, మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించలేదని, బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లలో బిసి రిజర్వేషన్లు కల్పించలేదని, బీసీలపై విధించిన క్రిమిలేయర్ ను రద్దు చేయలేదని, జాతి జన గణ బిసి కులగణన చేపట్టలేదని పేరుకు మాత్రమే బీసీ ప్రధాని బీసీలకు మాత్రం అన్యాయం చేస్తూ అగ్రవర్ణాలకు పెద్దపీట వేస్తున్న చరిత్ర మోడీకే దక్కుతుందని అన్నారు. సమస్త బిసి ప్రజలారా హక్కులు అడుక్కుంటే రావు పోరాడితేనే వస్తాయి అని పూలే అంబేద్కర్ లు చెప్పినట్లుగా మన దేశంలో మన వాటా కోసం మన న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఢిల్లీ పై దండెత్తడానికి బీసీల ఉద్యమ రుచిని కేంద్రానికి రుచి చూపించడానికి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 2న జరిగే ఛలో ఢిల్లీ ఆందోళన కార్యక్రమానికి వరంగల్ జిల్లాతో పాటు నర్సంపేట నియోజకవర్గం నుండి బీసీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలిరావాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి సంగెం రమేష్, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, ప్రచార కార్యదర్శి పృథ్వీరాజ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్, పిట్టల సురేందర్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్, కడారి సురేష్, దాసరి సాయి కుమార్, కందికొండ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## కురవి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలి

**- కురవి మండల తాసిల్దార్ సునీల్ కుమార్ రెడ్డి కి వినతి పత్రం అందజేత.**
**- ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు %-% విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచి చర్యలు తీసుకోవాలి!**
**- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మ.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 29,( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాలోని కురవి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నేతలు మండల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. పి.డి.ఎస్.యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, ఎల్.ఎస్.ఓ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ శివ వర్మ మాట్లాడుతూ, "కురవి మండల పరిధిలో వేలాది గిరిజన విద్యార్థులు ఉన్నా, ఇంటర్మీడియట్ విద్య కోసం ఇప్పటికీ వారు మహబూబాబాద్, ఖమ్మం, వరంగల్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్నదని" ఆవేదన వ్యక్తం చేశారు."మండలంలోని ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని వాణిజ్య ప్రయోజనాలకు కాకుండా విద్యా అవసరాల కోసం ఉపయోగించాలి. అదే ప్రదేశంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తే వేలాది విద్యార్థులకు ప్రయోజనం కలుగుతుంది" అని పేర్కొన్నారు. "గత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుత ప్రభుత్వం అయినా విద్యార్థుల ఆకాంక్షలను గౌరవించి తక్షణమే కురవి మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలి" అని డిమాండ్ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం ఎంతో అవసరమని, అలా చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. "ప్రభుత్వ జూనియర్ కళాశాల కోసం మేము నిద్రాహారాలు మానుకుని ఉద్యమిస్తాం. ఇది మా హక్కు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తట్టుకోలేం!" అంటూ విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేష్, రమేష్, ప్రకాష్, విజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. "విద్యను వ్యాపారంగా కాక, హక్కుగా చూడాలి. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# ఎమ్మెల్యే దొంతికి మంత్రి పదవి కేటాయించాలి

**-రాజకీయ నీబద్ధతకు నిజాయితీకి నిదర్శనం దొంతి**
**-మంత్రి పదవికి ఎమ్మెల్యే దొంతి అర్హుడు**
**- మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ విజ్ఞప్తి..**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 29(నిజం న్యూస్ )నర్సంపేట ఎమ్మెల్యే రాష్ట్ర సీనియర్ నేత ఏఐసీసీ సభ్యులు దొంతి మాధవరెడ్డి గారికి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని చెన్నారావుపేట మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ కాంగ్రెస్ పార్టీ అది నాయకత్వానికి విజ్ఞప్తి చేసారు.. తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ ప్రభుత్వంలో మరో ఆరు మంత్రి పదవులను భర్తీ చేయాలని చూస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు రాజకీయ నిబద్ధతకు నిజాయితీకి నిదర్శనమైన గౌరవ నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి గారికి మంత్రి పదవి కేటాయించాలని.. 40 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎన్నోవ్వయ ప్రయాసాలు ఒడిదుడుకులను అనుభవిస్తూ నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి మంత్రి పదవి ఇవ్వాలని ఆయన అన్నారు..నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామ సర్పంచిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్ గా డిసిసిబి చైర్మన్ గా ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సుదీర్ఘకాలం పనిచేసి పిసిసి సభ్యులుగా ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి నిబంధత క్రమశిక్షణ కు మారుపేరుగా నిలిచి కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్ర నాయకుడిగా గుర్తింపు పొంది ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో పనిచేస్తూ వారు చేపట్టిన పాదయాత్రలో చురుకైన పాత్ర పోషించి 2004 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీల పొత్తులో భాగంగా నర్సంపేట టికెట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కంభంపాటి లక్ష్మారెడ్డికి టికెట్ కేటాయిస్తే లక్ష్మారెడ్డి గెలుపులో కీలక పాత్ర పోషించాడని 2009లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కొద్ది తేడాతో ఓటమి చవి చూసినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పనిచేస్తూ వచ్చారని 2014 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దొంతి మాధవరెడ్డి గారికి టికెట్ కేటాయించకుండా మోసం చేస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మరియు నియోజకవర్గ ప్రజల బలమైన కోరికతో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచి నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఏకైక స్వతంత్ర అభ్యర్థిగా ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్రవ్యాప్తంగా దొంతి మాధవరెడ్డి గారు ప్రభంజనం సృష్టించారని ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గుర్తుపై గెలిచిన ఎమ్మెల్యేలు టిఆర్ఎస్ పార్టీలో చేరిన కూడ అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్వతంత్ర ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ని టిఆర్ఎస్ పార్టీకి ఆహ్వానించినప్పటికీ మంత్రి పదవి ఇస్తామని కోట్ల రూపాయల కాంట్రాక్టులు ఆఫర్లు చేసిన ఆశపడకుండా కాంగ్రెస్ పార్టీని వీడకుండా మాతృ పార్టీపై ప్రేమతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గారి సమక్షంలో ఢిల్లీలో చేరి తన రాజకీయ నిబద్ధతను చాటుకోవడం జరిగిందని గుర్తు చేశారు..2014 నుండి 2018 వరకు ఎమ్మెల్యేగా నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి కష్టపడి పని చేస్తూ అప్పటి అధికార పార్టీ ఎన్ని రకాలుగా ఇబ్బందులకు గురి చేసిన కాంగ్రెస్ పార్టీని కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చిన గొప్ప గొప్ప నాయకుడు దొంతి మాధవరెడ్డి గారు 2018 ఎన్నికల ముందు టీపీసీసీ అధ్యక్షులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన ప్రజా చైతన్య బస్సు యాత్రను ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా ముందుండి నిర్వహిస్తూ ముందుకు నడపారన్న విషయాన్ని గుర్తు చేశారు 2018 ఎన్నికల్లో స్వల్ప తేడాతో ఓడిపోయినప్పటికీ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పార్టీ కోసం నిలబడే వ్యక్తిగా గుర్తింపు పొందిన నాయకుడని దాదాపు నర్సంపేట నియోజకవర్గం ఏర్పడి 45 ఏళ్ల చరిత్రలో చేతి గుర్తుపై గెలిచిన దాఖలాలు లేకపోగా మొదటిసారి నర్సంపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై గెలిచిన ఏకైక నాయకుడు దొంతి అని అన్నారు.కానీ తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ అధిష్టానం పార్టీలు ఫిరాయింపులు చేసిన వారికి కొత్తగా వివిధ పార్టీల నుండి పదవుల కోసం పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులను ఇవ్వడం వరంగల్ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడిగా ఉండి కాంగ్రెస్ పార్టీ కోసం ఎన్నో త్యాగాలు చేసిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వకుండా వరంగల్ ఉమ్మడి జిల్లా అదేవిధంగా నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను నిరాశకు గురి చేయడం సరికాదని వారు అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో భర్తీ చేయనున్న మంత్రి పదవుల్లో అవకాశం కల్పిస్తే నిఖార్సయిన కాంగ్రెస్ నాయకుడికి గౌరవం దక్కుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు..అధికారంలో ఉన్నా లేకపోయినా కార్యకర్తలను పార్టీని కంటికిరెప్పలా కాపాడుకునే ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారికి మంత్రి పదవిని కట్టబెట్టి తగిన గౌరవం ఇవ్వాలని అన్నారు.. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారికి మంత్రి పదవి ఇచ్చి నర్సంపేటకు మంత్రి పదవి వస్తుందని ఎదురు చూస్తున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు న్యాయం చేయాలని ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు మండల ప్రజల పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామని మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు..

## మంత్రి పదవికి అర్హతలో ప్రధముడు నర్సంపేట ఎమ్మెల్యే దొంతి

**- మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మార్చి 29(నిజం చెపుతాం న్యూస్ )తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంలో వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు, రాజకీయ నిబద్ధతకు నిదర్శనమైన వ్యక్తి, మంత్రి పదవీకి అర్హతలో ప్రధముడైన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి మంత్రి పదవీ ఇచ్చి గౌరవించాలని నర్సంపేట నియోజకవర్గ నాయకులు చెన్నారావుపేట మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి గారు కోరారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా వున్న మంత్రి పదవులను భర్తీ చేస్తున్న నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో సీనియర్ నాయకునికి మొదటగా ప్రాధాన్యత నివ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం దొంతి మాధవరెడ్డి 40 ఏళ్లుగా చేసిన త్యాగాన్ని హైకమాండ్ గుర్తించి మంత్రి పదవీని కట్టబెట్టాలన్నారు. నర్సంపేట నియోజక వర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అమీనాబాద్ గ్రామ సర్పంచ్ గ తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి సొసైటీ చైర్మన్, డీసీసీబీ చైర్మన్గా, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా, ఏఐసీసీ సభ్యులుగా పదవులు చేపట్టి క్రమశిక్షణతో కాంగ్రెస్ పార్టీ ఎదుగుదల కోసం అహర్నిశలు కష్టపడిన సీనియర్ నాయకుడిని హైకమాండ్ గుర్తించాలన్నారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ లను కోరారు.

## ఏఐ ల్యాబ్ ని ప్రారంభించిన జిల్లా విద్యాశాలధికారి పాణిని



ఏటూరునాగారం(ములుగు) మార్చి29నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో: ఏటూరునాగారం పాఠశాల లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఏ ఐ కంప్యూటర్ ల్యాబ్ ను ములుగు జిల్లా విద్యా శాఖాధికారి జి. పానిణి ఏటూరునాగారం మండల విద్యా శాఖాధికారి కొయ్యడ మల్లయ్య తో కలిసి రిబ్బన్ కట్ చేసి ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ ల్యాబ్ 3 నుండి 5 వ తరగతి విద్యార్థులకు చదువులో వెనుకబడిన వారికి ఉపయోగకరంగా ఉంటుందని, ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంను ప్రభుత్వ బడి పిల్లలు వినియోగించుకోవాలని డీఈవో జి. పానిని తెలియచేసారు, ఈ సందర్భంగా ప్రాధమిక పాఠశాల హెడ్ మాస్టర్ పి. నటరాజ్ మాట్లాడుతూ ఎంపీపీస్ రామన్న గూడెం పాఠశాలను ఎంపిక చేయడం పట్ల హర్షం వెలుబుచ్చారు. ఉపాధ్యాయులు విజయ్ , ప్రవళిక,వెంకట్, కవితలు ఏ ఐ ద్వారా విద్యార్థులకు పాఠాలు బోధించారు, విద్యార్థులు ఉత్సాహంగా నేర్చుకున్నారు

## ఆచూకీ తెలుపగలరు

.



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 29 నిజం చెబుతాం గూడూరు మండలం కొమరం భీమ్ నగర్ గ్రామానికి చెందిన నూనావత్ అంసి %ఽ/శీ% పోట్ట (48 సంవత్సరాలు) అను ఆమె వ్యవసాయం చేస్తూ జీవిస్తున్నారు. ఇట్టి క్రమంలో తన భర్త తో గొడవ జరగడం వలన తేది 28.03.2025 న ఉదయం 07.00 గంటలకి తను ఇంటిలో ఎవరు లేని సమయంలో ఇంటి నుండి వెల్లిపోయినది. తన కొడుకు మంగీలాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనైనది. మీకు ఎక్కడైనా కనిపిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరుఎస్సై బి గిరిధర్ రెడ్డీ

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 29 నిజం చెబుతాం గూడూరు మండలం దామరవంచ గ్రామ లో ఎంజి ఎన్ఆర్ ఈజిఎస్ ఐదు లక్షల రూపాయల నిధులను మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ సహకారంతో మంజూరు అవ్వగా అట్టి సిసి రోడ్లు పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాధవ పెద్ది ప్రదీప్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడిల రమేష్ మండల యూత్ ఉపాధ్యక్షుడు సనుప సుదర్శన్ షేక్ రఫీ ఎస్ కే యాకుబ్ పాషా ఓకే కృష్ణ కందికట్ల ఉపేందర్ దారం జానీ మండల్ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు ఎస్ కే యాకుబ్ పాషా కాంగ్రెస్ నాయకుడు తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం

**- దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ.మంత్రి సీతక్క**





ఏటూరునాగారం(ములుగు) మార్చి29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:దివ్యాంగుల ఆత్మగౌరవమే ప్రజా ప్రభుత్వ ప్రథమ కర్తవ్యం అని, దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేస్తున్నట్లు రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క తెలిపారు.శనివారం ఏటూరునాగారం మండల కేంద్రం లోని గిరిజన భవన్ లో జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష అధ్యక్షతన దివ్యాంగులకు వివిధ రకాల సహాయ ఉపకరణాలు అందించే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దివ్యాంగులలో ఆత్మ విశ్వాసాన్ని నింపేందుకే ఈ సహాయ ఉపకరణాల పంపిణీ చేయడం జరుగుతుందని, వారిని ఆత్మగౌరవంతో జీవించేలా చేయడమే ప్రజా ప్రభుత్వ ప్రథమ లక్ష్యం అని, అందులో భాగంగానే మన ములుగు జిల్లాలోని దివ్యాంగులకు గతం లో 4 చోట్ల ప్రత్యేకమైన శిబిరాలను నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి అందులో నుండి అర్హులను ఎంపిక చేయడం జరిగిందని, ఈ అర్హులైన దివ్యాంగులకు అలింకో సంస్థ సహకారంతో సహాయ ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సహాయ ఉపకరణాలను తీసుకున్న లబ్ధిదారులు పునరుత్తేజ%శీ%తో తమ జీవితాన్నికొనసాగిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. వైకల్యం అనేది ఏదో ఒక్క అవయవానికి మాత్రమే ఉంటుంది. కాబట్టి వైకల్యం ఉన్న అవయవాన్ని గురించి వేదనకు గురికాకుండా ఆరోగ్యంగా ఉన్న మిగతా అవయవాల తో ధైర్యంగా ముందుకు వెళ్ళే ప్రయత్నం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగానే వారికి ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగ అవకాశాల కోసం ప్రత్యేకంగా ఒక వెబ్ సైట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, వారికి వివిధ రకాలుగా ప్రోత్సాహకాలు, అందించడం జరుగుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, యువ వికాసం వంటి వివిధ సంక్షేమ పథకాల్లో 5% రిజర్వేషన్ అలాగే ఉద్యోగాల్లో 4% రిజర్వేషన్ అందించే దిశగా ప్రభుత్వం అడుగేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం దివ్యా%శీ%గుల కోసం వారు చిరు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా లోన్లు, ప్రత్యేకంగా వాహనాలను రూపొందించడం జరుగుతుందని త్వరలోనే ఆ కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దివ్యా%శీ%గులు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని రకాల సేవలనువివియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు కూడా సమాజం తో అన్ని విధాలా పోటీ పడాలని, వారు అన్నిరంగాల్లో స్వయం సమృద్ధి సాధించేలా సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. గతం లో అవకాశం రాని దివ్యా%శీ%గుల కోసం భవిష్యత్తులో ఈ శిబిరాలను జిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాలలో నిర్వహించి వారికి కూడా సహాయ ఉపకరణాలు అందించడం జరుగుతుందని అన్నారు. దివ్యాంగులు ఈ సహాయ ఉపకరణాలను వినియోగించుకొని మరింత ధైర్యంతో వారిలోని వైకల్యాన్ని దాటి ముందడుగు వేయాలని సూచించారు. కార్యక్రమం లో ముందుగా సభాధ్యక్షతవహించినటువంటి జిల్లా సంక్షేమాధికారిణి మాట్లాడుతూ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ప్రత్యేక చొరవతో దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందించే%శీ%దుకు గతంలో జిల్లాలో ములుగు, పస్రా, ఏటూరునాగారం, కన్నాయిగూడెం లలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి దరఖాస్తులను తీసుకోవడం జరిగిందని అన్నారు. ఆ దరఖాస్తుదారుల నుండి అర్హులైన 467 మంది లబ్దిదారులను గుర్తించి వారికి 63 లక్షల రూపాయలతో 857 పరికరాలను మంజూరీ చేయడం జరిగిందని తెలిపారు. జనవరిలో ములుగులో కార్యక్రమం నిర్వహించి పరిసర ప్రాంతాల లబ్దిదారులకు సహాయ ఉపకరణాలు అందించడం జరిగిందని, కాగా ఈ రోజు ఏటూరునాగారం గిరిజన భవన్ లో గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి, ఏటూరునాగారం, మంగపేట, కన్నాయిగూడెం, వాజేడు, వెంకటాపురం, మండలాలకు చెందిన లబ్ధిదారులకు నేడు ఇక్కడసహాయఉపకరణాలను అందించడం కోసం ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ శిబిరం లో 297 మంది లబ్ది దారులకు గాను సుమారు 40 లక్షల రూపాయల విలువచేసే 525 ఉపకరణాలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా పైన తెలిపిన మండలాల నుండి అర్హులైన దివ్యా%శీ%గులకు రెట్రో ఫిట్టెడ్ ట్రై సైకిళ్ళు, చేతితో నడిపే ట్రై సైకిళ్ళు, వీల్ చైర్స్, వినికిడి యంత్రాలు, మూడు చక్రాల స్కూటర్లు, వివిధ రకాల చేతికర్రలు మొదలగునవి, అలింకో సంస్థ – హైదరాబాద్ వారి సహకారం తో "సామాజిక అధికారితా శివిర్" లో భాగంగా అందించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం మంత్రి అర్హులైన దివ్యాంగులకు సహాయ ఉపకరణాలు అందచేశారు.అనంతరం మంత్రి, కలెక్టర్ దివ్యాంగులతో కలసి భోజనం చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ, ఆర్ డిఓవెంకటేష్,ఏటూరునాగారం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపివో ఈపి ప్రేమలత, దివ్యాంగుల సంక్షేమ సంఘం రాష్ట్ర, జిల్లా , మండల స్థాయి నాయకులు పూజారి మాణిక్యం, భాస్కర్, వివిధ సెక్టార్ల ఐసిడిఎస్ సూపర్వైజర్లు, డి డబ్ల్యూ ఓ కార్యాలయ సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, దివ్యాంగుల శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ఎఫ్ ఆర్ ఓ గణేష్, డి ఎమ్ సి రమాదేవి, వివిధ అనుబంధ విభాగాలైన డిసిపియు, సి హెచ్ ఎల్, సఖి , ల సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, అలింకో సంస్థ ప్రతినిధులు సాయి, లబ్ధిదారులైన దివ్యాంగులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది వేళ నవ సంకల్పానికి నాంధి పలకాలి



తొర్రూరు మార్చ్ 29(నిజం చెప్పుతాం) ఉగాది పర్వదినం సందర్భంగా నవ సంకల్పానికి నాంది పలకాలని బోప్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ అన్నారు.శనివారం డివిజన్ కేంద్రంలోని పాటి మీది ఆలయంలో బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని బ్రాహ్మణ ప్రతినిధులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ..... విశ్వా వసు నామ సంవత్సరం ప్రజలకు సుఖసంతోషాలను కలిగిస్తుందని తెలిపారు. ఉగాది లో ముఖ్యమైనది షడ్రుచుల సమ్మేళనం అని, జీవితంలో ఎదురయ్యే సుఖదుఃఖాలను ఒకే విధంగా స్వీకరించాలని విషయాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ఉగాది నాటి ఆచారాల్లో పంచాంగ శ్రవణం ముఖ్యమైనదని, సంవత్సరంలో జరగబోయే శుభాశుభాలు, లాభనష్టాలు, ఆదాయ ఫలితాలు, వర్షపాతం, పంటలు, వ్యక్తుల జాతక ఫలితాలు, అనేకానేక విషయాలు పంచాంగం ద్వారా తెలుసుకోవచ్చన్నారు.బ్రాహ్మణ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏటా ఉగాది పంచాంగాన్ని ప్రజల ముందుకు తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగు నవీన్ శర్మ, తొర్రూరు మండల బ్రాహ్మణ సమితి అధ్యక్షులు ఓలేటి లక్ష్మీణాచార్యులు, పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు కొల్లావజ్జుల రమేష్ శర్మ, వేన్నప్ప మోహన్ శర్మ, వివి శర్మ, అడ్లూరి సోమేశ్వర శర్మ, అలహరి శ్యాంసుందరాచార్యులు, కాటూరి కృష్ణమాచార్యులు, గోవర్ధనం రామాచార్యులు, రేణిగుంట్ల శివశర్మ,, కైంకర్యం క్రాంతికుమార్ ఆచార్యులు, కురికాల శేషు, అన్నా వజ్జుల రాంబాబు లు పాల్గొన్నారు.

# మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణం మంజూరు

**- మంత్రి సీతక్క**

ఏటూరునాగారం(ములుగు) మార్చి29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:రాష్ట్రంలో మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం లో భాగంగా మహిళా సంఘాలకు ప్రోత్సాహకాలు అందిస్తూ అండగా నిలబడుతుందనీ రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఏటూరునాగరం ఐటీడిఏ కార్యాలయ ఆవరణం లో ఇందిర మహిళల శక్తి క్యాంటీన్ ను రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి క్యాంట్లను మహిళా సంఘాల వారు ఏర్పాటు చేయడం కోసం రుణాలు



మంజూరు చేసి ప్రారంభించడం జరిగిందని, ప్రతి ఒక్క మహిళ వచ్చిన అవకాశాన్నిఉపయోగించుకోవాలని మన ప్రాంతంలో ఎలాంటి బిజినెస్ పెడితే అందరికీ ఉపయోగపడుతుందో అలాంటి వాటిని ఎంచుకోవాలని సూచించారురాష్ట్రంలో పేదరిక నిర్మూలననే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు



పోతున్నదని, ప్రభుత్వ కల్పిస్తున్న అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహసిల్దార్, ఎం పి డి ఓ, ఐటి డి ఏ అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి విగ్రహ ప్రతిష్ట పోస్టర్ ని ఆవిష్కరించిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు) మార్చి29 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:స్వామి శరణం స్వామి శరణం స్వామియే శరణమయ్యప్పఏటూర్ నాగారం మండల కేంద్రంలో అత్యంత వైభవంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ట పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి సీతక్క అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట పోస్టర్ ఆవిష్కరించారు మంత్రివర్యులు అయ్యప్ప స్వామి ఆలయంలో మండపం ఐదు లక్షల తోటి వేపిస్తానని మాట ఇచ్చారు మంత్రి కి అయ్యప్ప ఆలయ కమిటీ తరపున ధన్యవాదాలు తెలియజేశాము ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బోలసాని గౌరీ శంకర్ వైస్ చైర్మన్ అల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి బోడ సత్యం సంగోజు మాధవాచారి జూపాక అర్జున్ సాయిబాబా దేవాలయం కమిటీ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ కాంగ్రెస్ మండల్ నాయకులు పాల్గొన్నారు

# డాక్టర్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్‌కి మంత్రి పదవి ఇవ్వాలి

**- మరిపెడ పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్**

డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మార్చి 29 నిజం న్యూస్మరిపెడ మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షైక్. తాజద్దీన్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి పదహారు నెలలు గడిచిపోతున్న, ఇప్పటి వరకు మంత్రి వర్గ విస్తరణ లో భాగంగా బంజారా జాతి నుండి ఒక్కరికి మంత్రి పదవి ఇస్తే విద్యావంతుడు స్నేహశీలి మృధుస్వభావి, నిరంతరం ప్రజల్లో ఉండే నాయకుడు ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రు నాయక్ కు మంత్రి వర్గం లో చేర్చి మంత్రి పదవి ఇవ్వాలని ప్రభుత్వని కోరారు.డోర్నకల్ నియోజకవర్గ ప్రాంతం, ఇక్కడి ప్రజలు రాష్ట్రం లో సామాజిక ఆర్థిక,విద్యా రంగంలో వెనుకబ డిఉందని ఈ ప్రాంతం నుండి ఒక మంత్రి పదవి ఇస్తే ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, తెలంగాణ ప్రభుత్వనికి కోరుకోవడం జరుగుతుందనీ తెలిపారు.పది సంవత్సరాలు పార్టీ కోసం కష్టపడి గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసిన నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజల కష్టాలను దగ్గరుండి చూసిన నాయకుడు వారికి మంత్రి పదవి ఇస్తే ప్రజల కష్టాలను తీరుస్తారాని,నిత్యం యువతను ప్రోత్సహిస్తూ చదువుకున్న యువకులు రాజకీయాలకు రావాలని ఈ రాజకీయ వ్యవస్థను మార్చాలని ఉద్దేశంతో యువతకు ప్రాధాన్య ఇచ్చిన నాయకుడనీ తెలంగాణలో 32 లక్షల మంది ఉన్న బంజారా



జాతికి న్యాయం జరగాలంటే, నిత్యం జాతీ ప్రయోజనాల కోసం కృషి చేసే నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ కి మంత్రి పదవి ఇవ్వాలనీ ప్రభుత్వంని నియోజకవర్గ ప్రజల తరుపున విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. తమ వైద్య వృత్తిలో స్వయంగా పేదల కష్టాలను చూసి చలించి వారి కష్టాలను తీర్చిదిద్దడానికి రాజకీయంగా అడుగుపెట్టి ప్రతిక్షణం వారికి అండగా ఉండి ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధిక మెజార్టీతో గెలిచిన నాయకుడు డాక్టర్ రామచంద్రనాయక్ , ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే మంత్రి పదవి ఇస్తే నేరుగా గిరిజనులకు ఇచ్చినట్లు అవుతుంది అని అన్నారు.

# బుడిగే సతీష్ గౌడ్ తల్లి లక్ష్మిని పరామర్శించిన నూనావత్ రమేష్ నాయక్




గూడూరు ప్రతినిధి ఫిబ్రవరి 29 నిజం చెబుతాం గూడూర్ మండలం బ్రాహ్మణ పల్లి గ్రామానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బుడిగె.సతీష్ తల్లి లక్ష్మి బ్రెయిన్ స్ట్రోక్ తో హైదరాబాద్ ఆసుపత్రి లో చికిత్స పొంది ఇంటికి రాగా అక్కడికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని పరామర్శించిన గూడూరు మాజీ ఎంపీపీ సర్పంచ్ నునావత్ రమేష్ నాయక్ వారితోపాటు మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ తదితరులు పాల్గొన్నారు

# ప్రజలకు జవాభిదారుగా, పారదర్శకతతో మున్సిపల్ శాఖ మంత్రి నడచుకోవాలి

**- ప్రచార ప్రకటనలు మినహా కాకినాడ అభివృద్ధి కి ప్రణాళికలు ఎక్కడ..? సామాజిక వేత్త దూసర్లపూడి..**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా):కాకినాడ మున్సిపాలిటీ విషయంలో గోంతేత్తి మీడియా ముందుకు పలు ప్రజా సమస్యలు తీసుకు వస్తున్నా, చీమ కుట్టినట్టు కూడా ఉమ్మడి కూటమి ప్రభుత్వానికి కనిపించడం లేదా..! అని సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు పేర్కొన్నారు. అమరావతి మంత్రి గా పొంగూరు నారాయణ ను అప్ గ్రేడ్ చేసి మున్సిపల్ మంత్రి గా జవాబుదారీ పారదర్శకత కలవారిని నియమించాలని ముఖ్యమంత్రి కి సామాజిక వేత్త దూసర్లపూడి రమణరాజు లేఖను రాసిన విషయం విధితమే, కాకినాడ జిల్లాకు మున్సిపల్ మంత్రి వస్తున్నారు..! వెళు తున్నారు..! కానీ కాకినాడజిల్లా కేంద్రం గురించి పట్టించుకోవడం లేదని... ప్రజల ప్రశ్నలకు జవాబు లేదు..!.? లేదని ఆయన పేర్కొన్నారు. అమరావతి మంత్రి గా పొంగూరు నారాయణ ను కొనసాగించి మున్సిపల్ మంత్రి గా కూటమి ప్రభుత్వానికి ప్రజలకు నడుమ వారధిలా జవాబుదారీతనం పారదర్శకత అందించే వారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించాలని సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు మీడియా ముఖంగా డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ లకు ఈమేరకు లేఖ వ్రాసారు. కాకినాడ జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో మొక్కుబడిగా ఫోటోలు ప్రెస్ నోట్ లు రిలీజ్ చేయడం తప్ప కాకినాడ నగర పాలక సంస్థ గురించి పట్టించుకుంటున్న జాడ ఏమాత్రం వుండటం లేదన్నారు. నిత్యం అమరావతి అప్పులు నిర్మాణాలు మీద దృష్టి కేంద్రీకరించిన నారాయణ మున్సిపల్ వ్యవహారాల మీద జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రిగా పాలనా వ్యవహారాల మీద శ్రద్ద చేయడం లేదన్నారు. పారదర్శకత జవాబుదారీ తనం వుంటే మంత్రి పర్యటనల్లో ప్రజలు ప్రజాసంఘాలు రాజకీయ పార్టీల నుండి వినతిపత్రాలు స్వీకరించేవారని దూసర్లపూడి పేర్కొన్నారు. పర్యటనల్లో ఎమ్మెల్యే వెంటబెట్టుకుని ప్రచార, ప్రసార ప్రకటనలు మినహా ఇప్పటివరకు నగర అభివృద్ధికి ప్రణాళిక ఏర్పాటు చేసిన దాఖలా లేదన్నారు. కాకినాడ సిటీ కమీషనర్, సిటీ ఎమ్మెల్యే, రూరల్ ఎమ్మెల్యే, కార్పోరేషన్ అధికారులు కలిసి కూర్చుని నగర అభివృద్ధి ప్రణాళిక జరిగితే పౌర సమస్యలు పరిష్కారం అవుతాయని ఈనాడు పత్రికతో సైతంగా ప్రజల అభిప్రాయాలు ప్రకటిస్తున్నప్పటికీ మున్సిపల్ మంత్రి ఆ రకంగా కార్యాచరణ ప్రణాళిక సూచించిన దిక్కు లేదని ఆయన పేర్కొన్నారు. కాకినాడ నగర పాలక సంస్థలో అవినీతి కి తావు లేకుండా కమీషనర్ పని చేస్తున్నప్పటికీ ఇతర విభాగ అధికారులు ఆమెకు సహకరించకుండా రాజకీయ నాయకులకు కొమ్ము కాస్తూ పరిపాలనా వ్యవహారాల్లో శృతిమించిన దళారీ వ్యవస్థలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారన్నారు. కమీషనర్ చెప్పిన పౌర సమస్యల పరిష్కారాన్ని చేయకుండా నిర్వీర్యం చేస్తున్నారన్నారు. తద్వారా ప్రజల్లో కమీషనర్ పట్ల వ్యతిరేకత రప్పించి ఆమె బదిలీ చేయించాలని తాపత్రయం చూపిస్తున్నారన్నారని దూసర్లపూడి తెలిపారు. కాకినాడ నగరంలో 30శాతం చెత్తలు డంపింగ్ యార్డ్ కు చేరడంలేదన్నారు. 40 వీధి మురుగుకాలువలు నిర్వహణ జరగడం లేదన్నారు. 50శాతం వీధి దీపాలు వెలగడం లేదన్నారు.100శాతం రోడ్లు డ్రెయిన్లు కలవర్టు నిర్మాణం పనులు జరగడం లేదన్నారు. సామర్లకోట సాంబమూర్తి నగర్ రిజర్వాయర్ ఆరట్లకట్ట రిజర్వాయర్ లలో జలాల నిల్వ పెరగలేదన్నారు. కలుషిత త్రాగు నీరు సరఫరా జరుగుతున్నదన్నారు. ప్రభుత్వ కార్యాలయాల ఆస్తిపన్ను కుళాయి పన్ను బకాయి అపరాధ రుసుముతో రూ.72కోట్ల మేరకు వుండగా రాష్ట్ర ప్రభుత్వం 15ఏళ్ల కాలంలో తిరిగి చెల్లించే పద్ధతిలో వివిధ ప్రభుత్వ శాఖలకు వాడుకున్న నిధులు



బకాయి రూ.210కోట్లు కాగా స్మార్ట్ సిటీ బకాయి రూ.186 కోట్లు వుందన్నారు. వీటికి జవాబులు లేకుండా మున్సిపల్ మంత్రి వచ్చినప్పుడల్లా మీడియాలో ఆర్భాటాలు చేయడం తప్ప స్థానిక ప్రజల ప్రయోజనాలకు ఫలితం వుండటం లేదన్నారు. జిల్లాకు చెందిన మంత్రి డిప్యూటీ సి ఎం కొణిదెల పవన్ కళ్యాణ్ పట్టించుకోకుండా మున్సిపల్ మంత్రి, ఇన్ ఛార్జ్ మంత్రి పట్టించుకోకుంటే మరెవరు జిల్లా కేంద్రం ప్రగతి గురించి శ్రద్ధ చేస్తారన్నారని సామాజిక వేత్త దూసర్లపూడి కాకినాడ జిల్లా ప్రజా ప్రతినిధులను విమర్శించారు. ఎన్నికల నిర్వహణ ఆర్థిక సంఘం నిధులు మృగ్యం కావడం వలన కాకినాడ అధోగతి చెందుతున్నదన్నారు. కోర్టు వ్యాజ్యాలపై ప్రభుత్వ పెండింగ్ ప్రక్రియ గురించి ప్రజలకు వివరణ ఇవ్వకుండా పలాయనం చిత్తగించడం కూటమి ప్రభుతానికి జవాబు దారీతనంగా లేదన్నారు.పొంగూరు నారాయణ ను అమరావతి మంత్రి గా ప్రమోట్ చేసి మున్సిపల్ మంత్రి గా పట్టణ నగరాల గురించి పూర్తి శ్రద్ధ, బాధ్యత వహించి ప్రజలు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు నుండి వినతి పత్రాలు స్వీకరించి పారదర్శక పాలన అందించే వార్కి ఇవ్వాలని రమణరాజు కోరారు.

# అమరావతిలో సిద్ధమవుతున్న సి.ఎస్.ఎఫ్.ఎల్



నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (అమరావతి): రాజధాని అమరావతితో మరో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు శ ం ఏ ా ం గా రూపుదిద్దుకుంటోంది. హత్యలు, అత్యాచారాలు, దొంగతనాలతో పాటు నార్కొటిక్, సైబర్ వంటి నేర పరిశోధనల్లో ఆధారాలను గుర్తించడంలో కీలకమైన సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (సి.ఎస్.ఎఫ్.ఎల్) ఇక్కడ ఏర్పాటవుతోంది. తుళ్లూరు సమీపంలోని %ఛీ%-14 రోడ్డు వెంబడి ఐదెకరాల విస్తీర్ణంలో దీన్ని నిర్మిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సుమారు రూ.400 కోట్ల వ్యయంతో దీన్ని నిర్మిస్తున్నాయి.

# రేషన్ కార్డుల ఈ కెవైసీ గడువు పెంపు..




**- పల్లెటూరు గ్రామాలలో ఈ కేవైసి అంటే తెలియని వారు ఎందరో..!**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (కాకినాడ జిల్లా): ఐటి వచ్చి టెక్ నాలాజీ ఎంత ప్రపంచం ఎలీనా పల్లెటూరు ప్రజానీకం (ఎక్కడ వేసిన గొంగళి) అక్కడే అన్న చందాన ఉన్నారు. రేషన్ కార్డు ఈ కేవైసి విషయంలో పూర్తి అవగాహన లేకపోవడం, విషయం తెలుసుకున్న చిన్న, మధ్య తరగతి కుటుంబాలు మీ సేవ కార్యాలయాలు చుట్టూ తిరిగిన, వారు సంబందించిన వివరాలు తమకు తెలియదని పేర్కొనడం, రేషన్ కార్డుల ఈ. కేవైసి విషయంలో అటు మీ సేవ, ఈ సేవ ప్రతినిధులకు పూర్తి అవగాహన లేకపోవడం, మినహా స్థానిక ప్రజలు ఇబ్బదులకు గురవుతున్నారు. మీ సేవ, ఈ సేవ ప్రతినిధులకు పూర్తి అవగాహన రేషన్ కార్డు ఈ కేవైసి పై కల్పించవలసిన అవసరం ప్రభుత్వం పై ఉంది. అలాగే రేషన్ కార్డు ఈ కేవైసి నమోదు విషయంలో జిల్లా, మండల, గ్రామ స్థాయిలో, స్థానిక మండల రెవెన్యూ, పౌర సరఫరాల శాఖ విస్తృత ప్రచారం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. రేషన్ కార్డుల్లో పేర్లు ఉన్నవారు ఈ-కేవైసీ చేయించుకునే గడువును అధికారులు పొడిగించారు. ఈనెల 31తో ముగియనుండగా దాన్ని ఏప్రిల్ 30 వరకు పెంచారు. దీంతో ఇప్పటివరకు ఈ-కేవైసీ పూర్తి చేయనివారు వెంటనే చేసుకోవాలని అధికారులు సూచించారు. మరోసారి గడువు పెంచే అవకాశం ఉండకపోవచ్చని పేర్కొన్నారు. కానీ ప్రజలు ఈ కేవైసి కోసం చెప్పులు అరిగేలా తిరుగుతున్న సరిగా అవగాహన లేక సరైన సూచన, సమాధానం చెప్పే నాథుడే కరువయ్యాడు.

# సీనియర్ జర్నలిస్టు మధుసూదన రావుకు ఉగాది పురస్కారం...

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) మార్చి 29 :-60 సంవత్సరాలు పైబడి జర్నలిస్టు రంగంలో తన ప్రతిభను చాటుకుంటూ దేశ ప్రధానులు, రాష్ట్రపతులతో పాటు ఈ రాష్ట్ర ముఖ్య మంత్రులు, ఇతర ఉన్నత అధికారుల యొక్క మన్ననలు పొందిన సీనియర్ జర్నలిస్టు మధుసూదనరావును విశ్వగురు ప్రపంచ రికార్డు వారు ఉగాది పురస్కారంతో సత్కరించారు. శనివారం ఉదయం కాకినాడలో ఓ హొటల్లో పిఠాపురంకు చెందిన విశ్వ విజినరీ పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ముఖ్య అతిథిగా పాల్గొన్న విశ్వగురు వరల్డ్ రికార్డ్ సీఈవో డాక్టర్ సత్య వోలు రాంబాబు ఆధ్వర్యంలో మధుసూదన్ రావును ఘనంగా ఉగాది పురస్కారంతో సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమర్ అలీషా మాట్లాడుతూ, భారతదేశ మూల స్తంభాలలో ఒకటైన జర్నలిజం ఉనికిని ఈ రాష్ట్రంలో కాపాడుతున్న ఎందరో మహానుభావులు ఉన్నారని అందులో తంగిశెట్టి మధుసూదన రావు ముందుంటారని కొనియాడారు. ఎన్నో దేశ రాష్ట్ర ఆంగ్ల పత్రికలలో పనిచేసిన అనుభవంతో గుర్తింపు పొంది ఈ దేశ రాష్ట్ర పాలకుల యొక్క దృష్టిలో




తనకంటూ ఓ గుర్తింపు పొందిన జర్నలిస్టు మధుసూదన్ రావు అని అన్నారు. సుమారు 60 సంవత్సరాలు పైబడి ఇది వృత్తిలో 80 సంవత్సరాలు దాటిన సరే ఇప్పటికీ కొనసాగుతూ తన వృత్తి పట్ల అంకితభావంతో పనిచేస్తున్న మధుసూదనరావు జర్నలిస్టులు అందరికీ ఆదర్శప్రాయుడు అని కితాబునిచ్చారు. ఈ ఉగాది పురస్కారాల కార్యక్రమంలో రాష్ట్ర ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వీర శంకర్, ప్రైమ్ టీవీ9 సీఈవో డాక్టర్ పైడికొండల కిషోర్ కుమార్, సుందరపల్లి గోపాలకృష్ణ, కేవీపీ సత్యనారాయణ తో పాటు వివిధ రంగాల కళాకారులు నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# పోలీసులకు దొరికిన అదృష్యం అయిన విద్యార్థులు



**- రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్..**

నిజం చెపుతాం పత్రిక స్పెషల్ బ్యూరో (ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా): తల్లిదండ్రులు మందలించారని అలిగి ఇంటి నుంచి వెళ్లిపోయిన ఆరుగురు విద్యార్థుల జాడను 24 గంటలు గడవకుండానే పోలీసులు తెలుసుకున్నారని రావులపాలెం రూరల్ సీఐ విద్యాసాగర్ తెలిపారు. ఆలమూరు ఖండ్రిగ పేటకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఈనెల 24వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోగా శుక్రవారం తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారని ఆయన తెలిపారు. దీంతో కొత్తపేట డీఎస్పీ సుంకర మురళీ మోహన్ పర్యవేక్షణలో రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్,రూరల్ ఎస్సై తో అశోక్ తో పాటుగా గాలింపు చర్యలు చేపట్టామని, బాలలను గుర్తించి ఆలమూరు తీసుకుని వస్తున్నామని ఆయన తెలిపారు. విద్యార్థుల జాడ కనుక్కోవడానికి కృషి చేసిన మీడియాకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భవ వేడుకలు ఘనంగా నిర్వహించారు...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) మార్చి 29:-రోజు తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాకినాడ రూరల్ నియోజవర్గం కరప మండలం పెనుకుదురు గ్రామంలో దాసరి దొరబాబు ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకినాడ రూరల్ నియోజకవర్గం కోకో కటకంశెట్టి వెంకట ప్రభాకర్ బాబి పాల్గొని తెలుగుదేశం జెండా ఆవిష్కరించారు అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం పనిచేసిన కార్యకర్తలకు గుర్తించి తత్కారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దాసరి వీరబాబు, మట్టపర్తి కొండ, విజయ్ బాబు, పప్పిసెట్టి హరిబాబు, సలాది శ్రీనివాసరావు, కర్రి శ్రీను, పలివెల త్రిమూర్తులు, మందరపు చిట్టిబాబు, మార్గందేయులు, సవరపు సత్తిబాబు, తోట కృష్ణ, తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గవర్నమెంట్ పాలిటెక్నికల్ కళాశాలలో క్యాంపస్ జాబులకు 34 మంది సెలెక్ట్



లి తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి29 నిజం చెప్తా న్యూస్ అనపర్తి గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ లో వివిధ కంపెనీలకు సంబంధించిన క్యాంపస్ ఇంటర్వ్యూ లలో సెలెక్ట్ అయిన 34 మంది విద్యార్థులకు అప్పోయింట్మెంట్ ఆర్డర్స్ ను అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి విజయకుమార్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను కలిసిన తాండ్ర సాంబశివరావు



బాపట్ల (నిజం చెవుతాం)టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ను మంగళగిరిలోని సెంట్రల్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సన్మానించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి సారి ఎన్నికల ద్వారా ఏర్పడిన రాష్ట్ర కమిటీ గురించి మరియు కొత్తగా ఏర్పడిన కమిటీ యొక్క విధివిధానాల గురించి వివరించగా, 130 సంఘాల మద్దతుతో ఒక రాష్ట్ర స్థాయి కమిటీ ఏర్పడటం సంతోషం అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలియ జేశారు. రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తో పాటు ప్రధాన కార్యదర్శి సూరెడ్డి శివకుమార్ మరియు గౌరవాధ్యక్షులు అన్నే రామారావు లు మాజీ సైనిక కార్పొరేషన్ ఏర్పాటు కు అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపగా, భవిష్యత్తు లో రాష్ట్ర స్థాయి లో ఏర్పడిన కమిటీ తో కార్పొరేషన్ ఏర్పాటు మొదలు అన్ని విషయాలలో ప్రభుత్వం తరపున సంప్రదింపులు జరపటానికి సిద్ధంగా ఉంటాము అని తెలియ జేసి, సంక్షిప్త సమాచారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకు రావటానికి అన్ని విషయాలతో ముందుకు రావాలని టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలియ జేశారు. కార్యక్రమంలో స్టేట్ అసోసియేషన్ ట్రెజరర్ ఉమామహేశ్వర రావు, సీనియర్ మాజీ సైనికులు %జప్ణఽ% కృష్ణా రావు, మునిపల్లె శ్రీనివాసరావు మరియు రుక్మ ధర రావు మొదలగువారు పాల్గొన్నారు.

# మతం ముఖ్యం కాదు మానవత్వమే ప్రధానం

మచిలీపట్నం,మార్చి 29,నిజం న్యూస్ కృష్ణా జిల్లా బ్యూరో.నేటి సమాజంలో మానవత్వం మంట కలిసిపోయి ,హింసావాదం పెరిగిపోతోందని దాని కారణంగానే పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణం అని క్రైస్తవ సంఘాల అధిపతులు ఆరోపించారు.శనివారం స్థానిక తెలుగు చర్చిలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో వివిధ క్రైస్తవ సంఘాల అధిపతులు మాట్లాడుతూ మతం ముఖ్యం కాదని,మానవత్వం ముఖ్యమని అన్నారు.మనుష్యులలో స్వార్థం పెరగటం వల్లనే ప్రాణాలు తీస్తున్నారని విమర్శించారు.ఇటీవల మరణించిన పాస్టర్ పగడాల ప్రవీణ్ కుమార్ మరణంపై క్రైస్తవ సమాజం తీవ్ర ఆందోళనకు గురవుతోందనీ,ఈ విషయంలో ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని అన్నారు.ప్రవీణ్ మరణం అవాంఛనీయమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో క్రైస్తవులపై ఇటీవల కాలంలో దాడులు పెరిగి



పోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రవీణ్ మరణాన్ని రోడ్డు ప్రమాదంగా చెపుతున్నారని ఐతే తమకు దీనిపై నమ్మకం కలగడం లేదని స్పష్టం చేశారు.విచారణను వేగంగా చేపట్టాలని,ఆలస్యం అయ్యే కొద్ది అనుమానాలకు తావిస్తుందనీ,నిష్పక్ష్య పాతంగా దర్యాప్తు చేసి అసలైన నిందితులను గుర్తించాలని కోరారు.అలాగే పోస్ట్ మార్టం రిపోర్టును బహిర్గతం చేయాలని,ఆలస్యం అయ్యేకొద్ది అపనమ్మకాలు తలెత్తే ప్రమాదం ఉందని అన్నారు.ఈనెల 30న మచిలీపట్నంలో ప్రవీణ్ కుమార్ మృతికి నిరసనగా శాంతి ర్యాలి నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ ర్యాలీ ఎవరికీ వ్యతిరేకం కాదనీ,న్యాయం చేయమని కోరుతున్నామని చెప్పారు.ఈ సమావేశంలో బె రాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్,పాస్టర్లు సి.ఎల్.జాస్పర్, ఎడ్విన్ సుధాకర్, ఏబెల్,కే.డేనియల్ రాజ్,వై.రాజు, వాల్టర్స్,చాట్ల వెస్లీ,జాషువా,అనపర్తి అనీల్,మతే భాస్కర్,తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల అభిమానం వెలకట్టలేనిది...

**- మహేంద్రవాడలో ఘనంగా న్యాయం కోసం నల్లమిల్లి ఒక్క సంవత్సరం అయిన సందర్భంగా వేడుకలు.**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి29 నిజం చెప్తా న్యూస్ అనపర్తి మండలం మహేంద్ర గ్రామంలో కార్యకర్తల అభిమానం వెలకట్టలేనిదని కార్యకర్తలు అందరికీ మా కుటుంబం రుణపడి ఉంటుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామంలో" న్యాయం కోసం నల్లమిల్లి " ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో సహ హాజరయ్యారు. గత సంవత్సరం ఇదే రోజున తనకు టిక్కెట్ విషయంలో సందిగ్ధత ఏర్పడినప్పుడు ఏమి చేయాలని ఆలోచన ఇచ్చి మహేంద్రవాడ గ్రామం నుంచి ప్రారంభించిన ట్రైం కోసం నల్లమిల్లి నేటికీ సంవత్సరం పూర్తయిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిఆయన తనయుడు మనోజ్ రెడ్డి పార్టీ శ్రేణులతో ర్యాలీగా తరలివచ్చారు. అనపర్తి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కష్టకాలంతో తమకు అండగా నిలిచిన కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుకునేందుకు నల్లమిల్లికి తరలి వచ్చిన స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేమూలారెడ్డి సతీమణి సత్యవతి , నల్లమిల్లి సతీమణి మహలక్ష్మి, కుమార్తె సనాతని, కోడలు సుమేఘరెడ్డి విచ్చేశారు యేదాది క్రితం



సంఘటనలు గుర్తుకు తెచ్చుకుని భావోద్వేగానికి గురైన నల్లమిల్లి, ఆయన సతీమణి మహాలక్ష్మి కంటతడి పెట్టారు.ఎన్ని జన్మలెత్తినా కార్యకర్తల రుణం తీర్చుకోలేనిది, అన్నివేళలా కార్యకర్తలకు అండగా ఉంటానని ఆయన తెలిపారు.ఆనాడు తమ కోసం ప్రాణత్యాగం చేయడానికి కూడా వెనుకాడని పలువురు కార్యకర్తలను మూలారెడ్డి కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు.

**తూర్పుగోదావరి జిల్లా అనపర్తి మార్చి29 నిజం చెప్తా న్యూస్**

అనపర్తి నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పార్టీ ఇంఛార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.శనివారం ఉదయం 9 గంటలకు అనపర్తి మండలం రామవరం లో ఎన్టీఆర్ విగ్రహం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పాలమూరు మీదుగా వసర్తి చేరుకుని అనపర్తి ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ లో అట్టహాసంగా వేడుకలు నిర్వహించారు. అనపర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ నల్లమిల్లి మనోజ్ రెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించి, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి ఆవిర్భావ సభను ప్రారంభించారు. ఈ వేడుకల్లో పార్టీ ప్రధాన కార్యదర్శి ఆళ్ల గోవింద, అనపర్తి మండల అధ్యక్షులు కొవ్వూరు శ్రీనివాస్ రెడ్డి ( దత్తుడి శ్రీను ) సత్తి దేవదానంద రెడ్డి సీనియర్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ దేశం పార్టీ నల్లవెల్లి మనోజ్ మాట్లాడుతూ సుదీర్ఘ కాంగ్రెస్ పాలనకు ప్రత్యామ్నాయంగా తెలుగుదేశం పార్టీ పుట్టిందని అన్నారు. రాష్ట్ర విభజన అనంతరం తెలుగు ప్రజలకు ఏకైక ఆశాదీపం తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టిడిపి సీనియర్ నాయకులను ఘనంగా సత్కరించారు.



# పేదవారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ

**- నిస్వార్థమైన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ**
**- 43 వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో కొండబాబు %ద% జ్యోతుల నవీన్**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు ) మార్చి 29 :-పేదవారి కోసం పుట్టిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని నిస్వార్థమైన కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు, జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ పేర్కొన్నారు. కాకినాడ సిటీ శాసనసభ్యులు వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో కాకినాడ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శనివారం తెలుగుదేశం పార్టీ 43 వసంతాల ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్, శాసనసభ్యులు వనమాడి కొండబాబు, మాజీ మంత్రివర్యులు సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు నాయకులు కార్యకర్తలతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరంమా తెలుగు తల్లికి గీతం ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం భారీ కేకును కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు అందజేసారు. అనంతరం సీనియర్ నాయకులు చిక్కాల రామచంద్రరావు మరియు కాకినాడ అర్బన్ నియోజకవర్గానికి చెందిన పలువర్ సీనియర్ నాయకులు నాయకురాలను సత్కరించి మెమొంటో అందజేశారు.ఆ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ తెలుగువారికి గుర్తింపు, గౌరవం నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీతో వచ్చాయని, తెలుగుదేశం పార్టీ పెట్టిన వేళా విశేషం చాలా గొప్పదని, అందుకే తిరుగులేని శక్తిగా తెలుగుదేశం పార్టీ ఎదిగిందని,





1982 మార్చి 29న ఆవిర్భవించిన తెలుగుదేశం పార్టీ 43 వసంతాలు పూర్తిచేసుకుని 44 వ ఆవిర్భావ వేడుక జరుపుకోవడం మనందరికీ ఆనందదాయకమని అన్నారు. అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీ పెట్టి 9 నెలల్లోనే అధికారంలోకి తెచ్చారని, బలహీన వర్గాలకు పక్కా గృహాలు, పెన్షన్లు, జనతా వస్త్రాలు, కిలో రెండు రూపాయలకే బియ్యం ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నిలబెట్టారని కొండబాబు పేర్కొన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నిస్వార్థ కార్యకర్తలు కలిగిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెలుగువారి ఆత్మగౌరవ నినాదంతో పుట్టి తెలుగు ప్రజల జీవితంలో వెలుగు నిలుపుతున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు ముఖ్యమంత్రిగా ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలతో ప్రజల వద్దకు పాలన తీసుకువచ్చారని, అదే స్ఫూర్తితో చంద్రబాబు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ పాలన కొనసాగిస్తున్నారని కోటిమంది సభ్యులతో, కార్యకర్తల సంక్షేమానికి పెద్ద పీట వేస్తూ పాలన సాగిస్తున్నారని పేర్కొన్నారుచిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజల దేవుళ్ళు నినాదంతో, ప్రతి పేదవాడికి కూడు గుడ్డ నీడ కల్పించాలని ఆశయంతో తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతి కాలంలోనే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకుడు అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు గారిని, పేదవాడి ఆర్థిక తోడ్పాటు కొరకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన మహనీయులు అన్న ఎన్టీఆర్ అని, రాష్ట్రం అప్పుల ఊబిలోకి నెట్టివేయబడినప్పటికీ సీఎం చంద్రబాబు అభివృద్ధిని సంక్షేమాన్ని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, పెంకె శ్రీనివాస్ బాబా, కలగా శివరాణి, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, కొండమూడి సత్యనారాయణ, నృసింహదేవర విశ్వనాథం, ఎంఎ తాజుద్దీన్, కొల్లాబత్తుల అప్పారావు, ఎండి జిలాని, ఒమ్మి బాలాజీ, ఎస్కే రహీం, సీకోటి అప్పలకొండ, ఎండీ ఖాన్, గుజ్జు దుర్గ బాబు, వడిసెల దాలమ్మ, కొప్పనాతి నాగ కుమారి, కొల్లు కుమారి, అంబటి చిన్న, పసగడుగుల శేషగిరిరావు, పసుపులేటి వెంకటేశ్వరరావు, పేరుమాల బలరాం, గుమ్మళ్ల విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# శాంతి సహనం కోల్పోవడంతో ఎన్నో అనర్ధాలు..

**- పీఠాధిపతి ఉమర్ ఆలీషా**
**-ఘనంగా విశ్వగురు ఉగాది పురస్కారాలు ప్రధానం**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మార్చి 29:శాంతి సహనం కోల్పోవడం ద్వారా మానవ జీవితంలో ఎన్నో అనర్ధాలు దారితీస్తాయని పీఠాధిపతి డాక్టర్ ఉమర్ ఆలీషా ఉద్బోధించారు. ఈ రెండింటి వల్ల సమస్యలకు మూలకారణంగా ఉంటుందని ఆయన హితోపదేశం చేశారు. శనివారం కాకినాడలోని ఓ హోటల్ లో విశ్వగురు వరల్డ్ రికార్డ్స్ 2025 ఉగాది పురస్కారాలను ఆయా రంగాల్లో నిష్ణాతులైన సుమారు 25 మందికి ఉమర్ ఆలీషా, విశ్వగురు ఫౌండేషన్ సీఈవో సత్యవోలు రాంబాబుల ఆధ్వర్యంలో వీటిని ప్రదాన చేశారు. ఈ సందర్భంగా ఉమర్ ఆలీషా మాట్లాడుతూ సమాజం వినాశనం వైపు కాకుండా వికాసం వైపు వెళ్లాలని సూచించారు. మానవసేవే మాధవ సేవ అని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని అలాగే పక్కతిని సంరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ఏదైదికి మూడు మొక్కలను నాటాలని చెప్పారు. కష్టాన్ని అధిగమించి సాగితే విజయాలు వస్తాయని ఉమర్ ఆలీషా చెప్పారు. ప్రతి ఒక్కరూ సేవ చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ఆయా రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలకు చేరాలని అభిలాషించారు.



వివిధ రంగాల్లో నిష్ణాతులైన కొండా నరసింహారావు, తంగిశెట్టి మధుసూదనరావు, విజయరావు జనార్దనం, డాక్టర్ రవికుమార్ చింత, పితాని గ్రిధారరావు, డాక్టర్ కె మురళీకృష్ణ విజయరావు వెంకట సుబ్బారావు, ప్రగల్లపాటి కనకరాజు, డాక్టర్ మాచవరం వెంకటేశ్వర్లు, ఎవివి జగన్మోహన్రావు, ఎర్రవాడ జగన్మోహన్రావు, ర్యాలీ సత్యనారాయణ, డాక్టర్ వరదానపల్లి కాశీ, బాబాల దుర్గాప్రసాద్, ఎం రాధా, పోలిశెట్టి వెంకట దుర్గాప్రసాద్, చింతపల్లి వెంకటరెడ్డి, గుత్తికొండ మణి మాధురి, అలమంద ప్రసాద్, కుంచర్ల విజయభాస్కర్, బల్లా శ్రీనివాసరావు, కాంద్రు రాజా శ్రీదేవి, డాక్టర్ చేపా శ్రీనివాసరావు, నూతలపాటి ఫణి శ్రీ, పిల్లారిశెట్టి రాజేశ్వరి, కావలిపురపు బాలకృష్ణలు ఈ అవార్డులు అందుకున్నారు. వీరిలో సుమారు ముగ్గురు ఈ కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల రాలేనట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో సినీ డైరెక్టర్ వీర శంకర్, ఈవెంట్ చైర్మన్ సుందరపల్లి గోపాలకృష్ణ, పైడికొండల కిషోర్ కుమార్, కేవివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉగాది పురస్కార గ్రహీతలు ప్రసంగించారు.

## జిల్లా ప్రజలకు, మీడియా మిత్రులకు, పోలీస్ లకు శ్ ఉగాది శుభాకాంక్షలు తెలిపిన బాపట్ల జిల్లా ఎస్పీ



బాపట్ల (నిజం చెవ్పుతాం)జిల్లా ప్రజలకు మీడియా మిత్రులకు జిల్లా పోలీస్ లకు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉగాది శుభాకాంక్షలు తెలిపినారు. ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ మార్చి 29 న జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ పత్రికా ప్రకటన విడుదల చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉగాది పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. హిందూ చంద్రమాన క్యాలెండర్ ప్రకారం తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగతోనే ఆరంభం అవుతుందన్నారు. ఉగాది పేరులోనే ఏడాది ప్రారంభమనే అర్థం ఉందని తెలిపారు. తీపి, పులుపు, చేదు, వగరు, ఉప్పు, కారం వంటి షడ్రుచులతో కలగలసిన ఉగాది పచ్చడి లాగే పోలీసు ఉద్యోగి జీవితంలో కూడా పని ఒత్తిడి, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, ఉద్యోగ సమస్యలు ఉంటాయని వాటిని ధైర్యంగా సమయస్ఫూర్తితో అధిగమించినప్పుడే ఆనందాలు, సుఖ సంతోషాలు దరిచేరతాయన్నారు. ఈ శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో మధురానుభూతులు నింపుతూ సుఖఃసంతోషాలు తీసుకురావాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.

## తెలుగుదేశం పార్టీ అంటే విలువలకు ,అభివృద్ధికి ,సంక్షేమానికి గుర్తింపు.,. పసుమర్తివనజ.



బాపట్ల ( నిజం చెపుతాం)తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, శ్రేయోభిలాషులకు 43 వ ఆవిర్భావ దినోత్సవశుభాకాంక్షలు. తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా 1982 వ సంవత్సరం మార్చి 29వ తేదీన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు పద్మశ్రీ నందమూరి తారక రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతిగా, ప్రజల సంక్షేమమే తన ఊపిరిగా, నారా చంద్రబాబుగారి సారథ్యంలో, యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో దినదినాభివృద్ధి చెందుతూ భారతదేశ రాజకీయాలలో సమున్నత స్థానాన్ని సంపాదించుకుని 43వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్న శుభ సందర్భంగా బాపట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే వేగేసాన నరేంద్ర వర్మ రాజు రాజుకి ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ , నాయకులకు,హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ యువ నాయకురాలు పసుమర్తి వనజ

## జై భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యుల ఎంపిక

బాపట్ల (నిజం చెపుతాం)బాపట్ల జిల్లా జై భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జంగం జ్యోతి ప్రసాద్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. శనివారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్లో జరిగిన జై భీమ్ జర్నలిస్ట్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అందులో భాగంగా అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా జంగం జ్యోతి ప్రసాద్ ను, గౌరవ అధ్యక్షులుగా చేగుడి మరియదాసును, ఉపాధ్యక్షులుగా బడుగు భరత్ ను,ప్రధాన కార్యదర్శిగా జంగం దాసును, సహాయ కార్యదర్శిగా కోండ్రు శ్రీకాంత్, కోశాధికారిగా కత్తి రాజును, కార్యవర్గ సభ్యులుగా కుమ్మరి కుంట రవికుమార్, దండమూడి మరియు దాసు, కోండ్రు సురేష్,షాలెం రాజు,లను సభ్యులు ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు జంగా జ్యోతి ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి నూతన అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు. అనంతరం నూతనంగ ఎన్నికైనకార్యవర్గ సభ్యులకు పలువురు శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టు కాగిత ప్రశాంత్, కాగిత స్టాలిన్,, రాజా అంబేద్కర్, సువర్ణ, బడుగు కృష్ణ, ఆనంద్, బాబు, బిజిలి, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధి నరేంద్ర మోదీ తోనే సాధ్యం




మిడ్జిల్ మండల్ మార్చ్ 29(నిజం చెపుతాం)మహబూబ్ నగర్ జిల్లా,జడ్చర్ల నియోజకవర్గం, భారతీయ జనతా పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలుశ్రీమతి %ణఖ% అరుణమ్మ గారి సహకారంతో నరేంద్ర మోదీ గారి సారథ్యంలో అభివృద్ధి ధ్యేయంగా ఈరోజు మిడ్జిల్ మండలంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా మండల స్థానిక ఎంపీడీవో గీతాంజలి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, బిజెపి మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాల మల్లయ్య, రాహుల్ నాయక్, శివ నాయక్,సద్దాం, బందరి ప్రశాంత్, మంగలి అశోక, కృష్ణయ్య,ఉప్పరి శ్రీను, రాములు, శాంతయ్య,హరి, కృష్ణాయ,రాములు, ఆంజనేయులు, అలివేలు, బాలామణికృష్ణాయ, యాదయ్య,తదితరులు పాల్గొన్నారు.

## 'వాగ్దేవి' లో ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు

చందుర్తి మార్చి 29:చందుర్తి మండల కేంద్రం జోగాపూర్ గ్రామం వాగ్దేవి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల యాజమాన్యం ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగు వారి పండుగ తెలుగు సంవత్సరం ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది చైత్ర శుద్ధ భాగ్యమినాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది అని పిల్లలకి వివరించారు. అలాగే ఉగాది రోజు ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి షడ్రుచుల సమ్మేళనం గా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుంది పచ్చడి ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి అనుభవానికి ప్రతీక. బెల్లం తీపి ఆనందానికి ప్రతీక, ఉప్పు జీవితంలో ఉత్సాహం రుచికి సంకేతం, వేప పువ్వు చేదు బాధ కలిగించే అనుభవాలు, చింతపండు పులుపు నేర్పుగా వివహరించాల్సిన పరిస్థితులు, పచ్చి మామిడి ముక్కలు వగరు కొత్త సవాళ్లు, కారం సహనం




కోల్పోయేటట్లు చేసే పరిస్థితులు అని పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పారు. అదేవిధంగా షెడ్రుచులతో పచ్చడిని తయారు చేసి పిల్లలందరికీ పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం పిల్లలతో అత్యంత ఉత్సాహంతో జరుపుకున్నారు. కరస్పాండెంట్ సద్గుణ చారి మాట్లాడుతూ...



విశ్వావసు నామ సంవత్సరం పిల్లల అందరికీ ఆయురారోగ్యాలు, విద్య అభివృద్ధి కలగాలని మనస్ఫూర్తిగా అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణ రహదారులకు మహర్దశ...

**- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రత్యేక చొరవతో**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 29 (నిజం చెపుతాం) హెచ్ ఏ ఎం(హైబ్రిడ్ ఆన్యూటి మోడల్ ) పథకం ద్వారా అత్యవసర నిర్వహణ నిధులు రూ.11.44 కోట్లు మంజూరు చేసిన సర్కార్,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, జిల్లా ఇన్చార్జి మినిస్టర్ దామోదర రాజనర్సింహ కి,రోడ్లు భవనాల శాఖ మాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కి, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క కి ,జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి, నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కు వనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు వనపర్తి నియోజకవర్గంలోని పలు గ్రామాలకు అనుసంధానంగా ఉన్న రోడ్ల అత్యవసర నిర్వహణ కోసం తెలంగాణ ప్రభుత్వం హెచ్ ఏ ఎం పథకం నుంచి ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖల ద్వారా రూ. 11.44 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఖిల్లా ఘణపురం నుంచి మహ్మద్హుస్సేన్ పల్లి గ్రామానికి రహదారి నిర్వహణ నిమిత్తం రూ 1కోటి మంజూరు.పెద్దమందడి మండలం వెల్టూర్ జాతీయ రహదారి నుంచి వయా గట్లఖానాపురం సోళీపురం వరకు రూ. 2.51 కోట్లు.గోపాల్పేట మండలం పిడబ్ల్యుడి రోడ్డు నుంచి, జడ్పీ రోడ్డు వరకు వయా పోలికెపహాడ్ రూ.1.51 కోట్లు.చిట్యాల గ్రామం నుంచి చిట్యాల తండా వరకు 92 లక్షలు.రేవల్లి మండలం నాగపూర్ లూప్ రోడ్ నుంచి నాగపూర్ వరకు రూ 1.50 కోట్లు.ఖిల్లా గణపురం ఆర్ అండ్ బి రోడ్డు నుంచి వయా సోళీపూర్,ఉప్పరపల్లి, సురాయపల్లి, జగ్గయ్యపల్లి, సుంకరయ్య పల్లి, కందూరు వరకు రూ 1.50 కోట్లు ఖిల్లా ఘనపురం మండలం సూరాయపల్లి బ్రాంచ్ రోడ్ నుంచి సూరాయపల్లి గ్రామం వరకు రూ. 80 లక్షలు వనపర్తి నుంచి పెబ్బేరు రోడ్డుకు రూ. 70 లక్షలు వనపర్తి నుంచి వయా చిట్యాల బుద్ధారం రోడ్డు వరకు రూ. 30 లక్షలు గోపాల్పేట నాగర్కర్నూల్ వయా పోలికేపహాడ్ రోడ్డుకు రూ. 70



లక్షలు,మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఇందుకు సంబంధించి వెంటనే పనులు ప్రారంభమవుతాయని ఆయా గ్రామాల మధ్యన ఈ రహదారుల మరమత్తుతో రవాణా సౌకర్యం మెరుగుపడుతుందని ఎమ్మెల్యే వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే భాగ్యం అందరికీ దక్కదు

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 29 (నిజం చెపుతాం)జిల్లా రెవెన్యూ విభాగంలో ప్రస్తుతం ఐ సెక్షన్ సూపరిండెంట్గా విధులు నిర్వహిస్తున్న నాయబ్ తహసిల్దార్ బక్షి శ్రీకాంత రావు ఉద్యోగ విరమణ సందర్భంగా దంపతులకి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని శనివారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య సహా శ్రీకాంతరావు కుటుంబ సభ్యులు, సన్నిహితులు, సహోద్యోగులు హాజరయ్యారు. ఉద్యోగ విరమణ సందర్భంగా శ్రీకాంత్ రావుని కలెక్టర్, అదనపు కలెక్టర్ల తోపాటు, సన్నిహితులు, సహోద్యోగులు శాలువాలతో సత్కరించారు.కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగం పొంది ప్రజాసేవ చేసే అదృష్టం అందరికి ఉండదని, ఆ అవకాశం దక్కిన వారు దాన్ని సద్వినియోగం చేసుకొని సేవ చేయాలని అన్నారు. ప్రస్తుతం ఉద్యోగ విరమణ పొందుతున్న శ్రీకాంత రావు తన ఉద్యోగాన్ని క్రమశిక్షణ, నిబద్ధత, అంకితభావంతో నిర్వర్తించారన్నారు.శ్రీకాంత రావు నుండి వచ్చే ఫైల్ ఏదైనా తెలుగు భాషలో చాలా స్పష్టంగా ఉంటుందని, చాలా మంచి నైపుణ్యత, అనుభవం కలిగిన ఉద్యోగి అని కొనియాడారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా అర్జీ ఇవ్వడానికి వచ్చే




బాధితులతోనూ ఆయన ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని చెప్పారు. పెండింగ్ ఫిర్యాదుల స్టేటస్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ఉంటారని చెప్పారు. ఇప్పుడు ఆయన ఉద్యోగ విరమణ పొందుతున్నారని చెప్పడం బాధగానే ఉందని అన్నారు. శ్రీకాంతరావు ఉద్యోగ విరమణ తర్వాత తన తదుపరి జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్లు తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ మాట్లాడుతూ శ్రీకాంత రావు చాలా మృదుస్వభావి అని, పనిని ఎంతో పద్ధతిగా చేస్తారని చెప్పారు. ఆయనకు అన్ని విషయాల పైన అవగాహన ఉందని అన్నారు. ప్రజావాణి అర్జీలను పరిష్కరించడంలో కీలకంగా




వ్యవహరించారన్నారు.అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య మాట్లాడుతూ శ్రీకాంత రావు సమయపాలన కలిగిన వ్యక్తి అని, ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నానని చెప్పారు.వీరితోపాటు కార్యక్రమానికి విచ్చేసిన వారంతా శ్రీకాంత్ రావు విధుల్లో భాగంగా చేసిన ప్రజాసేవ గురించి కొనియాడారు. కార్యక్రమంలో ఏవో భాను ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ రావు సన్నిహితులు, పాత్రికేయులు, సహోద్యోగులు,రెవెన్యూ ఉద్యోగులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి వేడుకలు...

**- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మార్చి 29 (నిజం చెపుతాం)హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, బీ ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్...ఉమ్మడి జిల్లా కు చెందిన కవులు...మాజీమంత్రి నిరంజన్ రెడ్డి కామెంట్స్..అతి తక్కువ సమయంలో ఎక్కువ ప్రభావంతమైన రచనలు చేశారు.యాభై సంవత్సరాలు సాహిత్యం లో ఉన్నారు.సాహిత్యం లో చేపట్టనటువంటి ప్రక్రియ నే లేదు..ఆంధ్ర మహాసభ లో, కమ్యూనిస్ట్ పార్టీ లో పని చేశారు.వ్యవస్థ తో, రాజ్యం తో రాజీ పడకుండా ఆయన పని చేశారు.భక్తి పాటలు, శృంగార, సందేశం ఇచ్చే పాటలు రచించారు.దాశరథి కి నిజమైన నివాళులు కెసిఆర్



నాయకత్వం లో తెలంగాణ ప్రభుత్వం అర్పించింది.తెలంగాణ



ఉన్నంత వరకు దాశ రథి పేరు ఉంటుంది.

## బ్రాహ్మణపల్లి రీచ్ నుండి అక్రమంగా ఇసుక తోలకాలు

**- ఎటువంటి అనుమతులు లేకుండా ఆగని రవాణా**

బోనకల్, మార్చి 29. నిజం చెపుతాం:బోనకల్ మండలంలో ఆగని ఇసుక దందా, రీచ్ నుండి అక్రమంగా ఇసుక తోలుతున్న ట్రాక్టర్ ను రాపల్లి గ్రామం వద్ద బోనకల్లు పోలీసు సిబ్బంది, ఆపి తగిన పత్రాలు చూపించాలని అడగగా వారి దగ్గర ఏమీ లేకపోవడంతో అక్రమ రవాణా తేలడం తో టక్టర్ను పట్టుకున్నారుఆ టాక్టర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు, యజమాని రాజకీయ నాయకులతో కలిసి పోలీసులతో సంప్రదింపులు నడుపుతున్నారని సమాచారం మేరకు, బోనకల్ సబ్ ఇన్స్పెక్టర్ మధు బాబును సంప్రదింపుగా, ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగేది లేదని అక్రమ ఇసుక రవాణా చేసేవారు ఎలాంటి వారైనా ఉపేక్షించేది లేదని వారిపై కేసు నమోదైనట్లు వెల్లడించారు,



# ఆశ్రయ సేవా సొసైటీ క్యాలెండర్ ఆవిష్కరన

## - పాల్గొన్న తహశీల్దార్ పున్నం చందర్



బోనకల్:మార్చి29. నిజం చెవుతా%శీ%:మండల తహశీల్దార్ కార్యాలయం నందు ఆశ్రయ సేవా సొసైటీ క్యాలెండర్ ను స్థానిక తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ ఆవిష్కరించారు. ఈ సంద్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు మార్గాల్లో పయనించ కుండా. సేవా కార్యక్రమాల్లో పనిచేయడం చాలా గొప్ప విషయం అని, మండల పరిధి లో జిల్లా స్థాయి లో వీరు చేస్తున్న సేవలను అభివర్ణించారు.. ముఖ్యం గా ప్రతి నెలా తలసేమియా చిన్నారుల కొరకు ప్రభుత్వ హాస్పిటల్ లో ఉండే రోగులకు గర్భిణి స్త్రీల కోసం ఏర్పాటు చేసే రక్త దాన శిబిరాల ను ఏర్పాటు చేస్తున్నందుకు ప్రత్యేకం గా అభినందించారు.. ఇలా అనేక మందికి సహాయ కారులుగా ఉండాలని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమం లో సంస్థ అధ్యకులు ఇరుగు నవీన్, సభ్యులు తగరం రమేష్, కుక్కల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# అటవీ ప్రాంత పేదలకు పోలీస్ ఆధ్వర్యంలో.. వితరణ

## - ముఖ్యఅతిథిగా ఐజి. స్వరాజ్ పాల్ వర్మ..

– చర్ల మార్చి 29( నిజం న్యూస్) బీజాపూర్ జిల్లా పామెడ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ 151 బెటాలియన్‌కు చెందిన పామెడ్ క్యాంపులో సివిక్ యాక్షన్ శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి . పామెడ్ జరపల్లి, ధర్మవరం, టెకలేరు, అంపూర్, సాపేడ్, ఉడతామళ్ళ తదితర గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు క్యాంపుకు తరలి వచ్చారు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ సూరజ్ పాల్ వర్మ, హాజరయ్యారు. గ్రామస్తులకు సైకిళ్లు దుప్పట్లు చీరలు జ్యోతి వ్యవసాయ పరికరాలు దీపాలు తో పాటు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు యువతకు క్రీడా సామాగ్రి అందజేశారు. స్కూల్ పిల్లలకు స్కూల్ డ్రెస్ బ్యాగులు నోటుబుక్కులు పుస్తకాలు స్టేషనరీ తదితర సామాగ్రిని పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఐజి మాట్లాడుతూ గ్రామస్తులకు రహదారి నిర్మించి బస్సులు నడిపినందుకు భద్రత బలగాలను అభినందించారు నక్సల్స్ ను నిర్మూలించడంలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ మృతాన్ని సీఎంతో ఉందని అన్నారు. గ్రామస్తులు తమ పిల్లలను పాఠశాలకు పంపాలని మీ సమస్య వచ్చినా సమీపంలోని శిబిరాన్ని సంప్రదించాలని ఆయన సూచించారు అనంతరం కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు విందు ఏర్పాటు చేశారు. 151 బెటాలియన్ సెకండ్ కమాండెంట్ శ్రీ నితిన్ సిండే శివ దాస్ సమస్యల పట్ల స్పందించిన బెటాలియన్ సంకల్పాన్ని పునరు ధ్ఘటించారు . ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ శ్రీ రాజీవ్ కుమార్, కమాండెంట్–151, శ్రీ నితిన్ షిండే శివదాస్, సెకండ్ ఇన్ కమాండ్ శ్రీ సుజిత్ కుమార్ సుమన్ అసిస్టెంట్ కమాండెంట్ తో పాటు పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు






# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు.



బోనకల్ : మార్చి 29. నిజం చెపుతాం: తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ రావుట్ల సత్యానారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ముందుగా పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరణ చేసి, కేక్ కటింగ్ చేసి మిఠాయి పంచారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభివృద్ధికోసం ఆవిర్భవించిన పార్టీ తెలుగు దేశం పార్టీ అని, పార్టీ ప్రారంభించిన 9 నెలల వ్యవధిలోనే కూడు,గూడు,గుడ్డ. అనే నినాదం తో అధికారం చేపట్టి జనతా వస్త్రాలు, 2రూపాయలు కిలో బియ్యం, పక్కా గృహాలు, మహిళలకు చట్ట సభల్లో రాజకీయ ప్రవేశం, ఆస్థిలో సగభాగం, లాంటి సంస్కరణలతో రాజకీయ రంగంలో చెరగని ముద్ర వేసిన ఏకైక పార్టీగా నిలిచిందని, సంక్షేమాలను ప్రజల కొరకు తీసుకొని వచ్చిన ఘనత ఎన్ టీ ఆర్ సొంతం అని సూర్యచంద్రులు ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ ఉంటుందని,కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు భాగం రమేష్, మైనేని రవికుమార్,సాధినేని హనుమంతరావు, కరివేద పిచ్చయ్య, మరీదు బరకయ్య, తూము పురుషోత్తమరావు,వనమా హరిబాబు, మండిపూడి గోర్కే, కొమ్మినేని వెంకటేశ్వరరావు తుటిపల్లి శ్రీనివాసరావు తూటిపల్లి వెంకట్రావు, గుడారి వెంకయ్య ఏసు పోగు నాగేశ్వరరావు, బంధం అనిల్ వట్టికొండ నవీన్,తాళ్లూరి పిచ్చయ్య, యానమద్ది అదయ్య, మేడేపల్లి శ్రీనివాసరావు నంజలా వెంకటేశ్వర్లు, సంద్ర ప్రసాద్, జిడుగు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

## - టీడిపి నియోజకవర్గ నాయకుడు: వట్టం నారాయణ దొర






భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి సత్యనారాయణ: మార్చి 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ వేడుకలు నియోజవర్గ నాయకులు వట్టం నారాయణ దొర అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయిన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే ఒక చరిత్ర. ఇది కేవలం అధికారం కోసం ఆవిర్భవించిన పార్టీ కాదు. తెలుగునాట అతిపెద్ద సామాజిక విప్లవానికి నాంది పలికి నాలుగు గోడల మధ్యకే పరిమితం అయిన రాజకీయం తెలుగుదేశం ఆవిర్భావంతో సామాన్యుని ముంగిటకు చేరింది. మదారాసీ పరదాల మాటున మగ్గిపోతున్న తెలుగుజాతి ఔన్నత్యానికి ఎన్టీఆర్ వెలుగును ప్రసాదించారు. చంద్రబాబు హయాంలో ఆ వెలుగు విశ్వవ్యాప్తం అయింది. దేశంలోనే తెలుగుదేశం పార్టీ కి ఒక ప్రత్యేకత వున్నది. దేశ రాజకీయ యవనికపై దశాబ్దాలుగా ప్రస్థానం సాగిస్తున్న అతికొద్ది ప్రాంతీయ పార్టీలలో తెలుగుదేశం ముందువరుసలో వుంది. వర్తమాన రాజకీయాలలో తెలుగుదేశం పార్టీకి ఎదురైనన్ని సవాళ్లు మరే ఇతర పార్టీకి ఎదురుకాలేదు. ఎన్నో సవాళ్లు, ప్రతికూల పరిస్థితులకు తట్టుకొని మనుగడ సాగించడం తెలుగుదేశం పార్టీకే చెల్లింది. అందుకు పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వేసిన పునాది, చంద్రబాబు దానిని పటిష్టం చేసిన వైనం అందుకు ప్రధాన కారణం. తెలుగునేలపై అతిపెద్ద సైన్యం తెలుగుదేశం పార్టీ స్వంతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హోడ్ అక్ కమిటీ నాయకులు వాసిరెడ్డి చలపతి రావు, మాజీ సర్పంచ్ బచ్చల భారతి,పార్టీ సీనియర్ నాయకులు మల్లడి లోకేష్, ముసునూరి చందర్రావు, యు వి రాంబాబు, వెంకట్రావు, యార్లగడ్డ రాజా, కేశవులు, సత్యనారాయణ, అబ్దుల్ నబీ, పూర్ణ, హరికృష్ణ, మల్లికార్జున్, శ్రీను, ముక్కెర రాజేష్, ప్రభాకర్ రావు, సుధాకర్, తాతా రామారావు, కొండబాబు, యాకూబ్, రామారావు, మహిళా నాయకులు కబుర్నిషా బేగం, శ్రీదేవి, శాంత, రమ తెలుగు యువత నాయకులు మానుకొండ ఉమాకర్ నల్లాడి పవన్, బచ్చల సుమేష్, పోశం రాము, గుంటి రాము అన్నగారి అభిమానులు పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం





భద్రాచలం మార్చి 29 (నిజం చెబుతాం న్యూస్)ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం కునవరం రోడ్ నందు సాయిబాబా ఆలయం వద్ద ఓం శ్రీ సాయి యూత్అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావుప్రతి సంవత్సరం ఎండాకాలం చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్న ఓం శ్రీ సాయి యూత్ కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిదులు,యూత్ కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మలమహానాడు ఆధ్వర్యంలో అంబెడ్కర్ జయంతి కరపత్రాలు విడుదల



భద్రాచలం మార్చి 29 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాఏప్రిల్14న జరిగే డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ 134వ జయంతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలనుశనివారం స్థానిక ఆదర్శ నగర్ కాలనిలోమలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడి పౌల్ రాజ్ ఆధ్వర్యంలో విడుదల చేశారు..అనంతరం ఆయన మాట్లాడుతూ మాలమహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబెడ్కర్ జయంతి కార్యక్రమం ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తూ సుమారు ఐదు వందల మందికి అన్నదానం చేస్తున్నామని ఈ ఏడాది కూడా అంబెడ్కర్ సెంటర్ లో ఏప్రిల్14న జరగబోయేఅంబెడ్కర్ జయంతి కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అల్లాడి జయ,తుమ్మల రాణి, దాసరి సామ్రాజ్యం,బట్టు లక్ష్మి కాంతం, దేగల వెంకటమ్మ, దాసరి వెంకన్న, దేగల ఏడుకొండలు, అల్లాడి వెంకటేశ్వర్లు, దేగల వాసు,తుమ్మల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కోటి 93 లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించనున్న నూతన బ్రిడ్జి శంకుస్థాపన



## - పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మార్చి 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సాంబాయిగూడెం పగిడేరు మార్గమధ్యంలో గల పేరంటాల చెరువు అలుగు సప్త ప్రతి సంవత్సరం వర్షాకాలం సమయంలో చెరువు అలుగుపడి ఇరు గ్రామాల ప్రజలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించిన పినపాక ఎమ్మెల్యే సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యకు పరిష్కారం కొరకు బ్రిడ్జి నిర్మాణానికి 1 కోటి 93 లక్షల రూపాయలు ప్రభుత్వం ద్వారా నిధులు కేటాయించి నూతన బ్రిడ్జి నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఈ యొక్క కార్యక్రమానికి ప్రభుత్వ అధికారులు, మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిరినకి నవీన్ మణుగూరు టౌన్ అధ్యక్షులు శివ సైదులు ,మణుగూరు శివాలయం గుడి చైర్మన్ కూచిపూడి బాబు పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం ,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




# తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ యన్ టి లావణ్యకి ఘన స్వాగతం పలికిన మండల నాయకులు

## - మాజీ జెడ్పిటిసి ఓస రాజేశ్వర్.



నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 29.(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ్ చందా మండలంలోని చామనపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయవాది ఎన్ టి లావణ్య కి మండల నాయకులు ఘన స్వాగతం పలికారు.తెలంగాణ రాష్ట్ర హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ ఎన్నికలలో పోటి చేసి మహిళా ఎక్జిక్యూటివ్ మెంబర్ గా విజయం సాదించిన మండలంలోని చామన్ పెల్లి గ్రామానికి చెందిన కూమారిహా ఎన్. టి.లావణ్య కు మండల ప్రజలు అందరు తరపున తాజా మాజి జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ అభినందనలు తెలిపారు. మండలం నుండి ఇంతటి ఘన విజయం సాధించడం మొదటి సారి అని,భవిష్యత్తు లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించి మండలనికి మరింత వన్నె తేవాలి అని ఆకాంక్షించారు.

# ముస్లిం కులస్తులు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కి వినతి పత్రం అందజేత




## - జింకలగూడెం గ్రామ ముస్లిం కులస్తులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ మార్చి 29 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే స్వగృహం నందు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి బూర్గంపాడు మండలం జింకలగూడెం గ్రామంలో సీతారామ ప్రాజెక్టు సమీపంలో ఉన్న ప్రభుత్వ భూమిలో రంజాన్ పండుగ నాడు ఈద్గా నిర్మించుటకు పర్మిషన్ ఇప్పించగలరు అని పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకి వినతి పత్రాన్ని అందజేసిన చింతలగూడెం గ్రామ ముస్లిం కులస్తులుఈ యొక్క కార్యక్రమంలో జింకల గూడెం ముస్లిం కుల పెద్దలు, ముస్లిం సోదరులు, తదితరులు పాల్గొన్నారు

# నర్సరీని సందర్శించిన ఎంపీడీవో రాధా రాథోడ్

## - జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కూలికి పని కల్పించాలి.




నిర్మల్ డివిజన్ ప్రతినిధి, మార్చి 29,(నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా లక్ష్మణ చందా మండలంలోని ఉపాధి హామీ పనులలో భాగంగా వడ్యాల్ గ్రామపంచాయతీని సందర్శించి కూలీలతో మాట్లాడి జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం మునిపల్లి గ్రామపంచాయతీకి వెళ్లి గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించి నర్సరీని సందర్శించి వేసవి కాల దృశ్య రోజుకు రెండుసార్లు నీరు పోసి మొక్కలను సంరక్షించాలని తెలియజేసినారు. ఇట్టి కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ,ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి పాలకవర్గం కృషి..

## - రైతు సేవా సహకార సొసైటీ చైర్మన్ గుడిపాటి సైదులు




తుంగతుర్తి మార్చ్ 29 నిజం చెపుతాం పాలకవర్గం, రైతుల సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు సింగిల్ విండో చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సభ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులు సకాలంలో రుణాలు చెల్లించి సంఘం అభివృద్ధికి సహకరించాలని, సెప్టెంబర్-24 నుంచి మార్చి-25 వరకు సొసైటీ ఆధ్వర్యంలో దాదాపు రూ.8 కోట్ల 17 లక్షల లావాదేవీలు నిర్వహించడం జరిగిందని, రైతులకు రుణమాఫీ కింద రూ.5కోట్ల 30 లక్షలు మాఫీ చేయడం జరిగిందని, 246 మంది రైతులకు ఇంకా రుణమాఫీ జరగాల్సి ఉందని, సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఇప్పటివరకు 10వేల బస్తాల యూరియా అందజేయడం జరిగిందని, 596 బస్తాల యూరియా నిల్వ ఉ న్నట్లు తెలిపారు. రైతులకు యూరియా, రుణమాఫీ, రుణాల విషయాల్లో ఇప్పటివరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనిచేసిన సిబ్బందిని అభినందించారు. ఈకార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు మోడెం శ్రీలత, కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎండీ.మజీద్, పెండెం యాదగిరి, కాకులారపు బిక్షం రెడ్డి, ఎనగందుల రామచంద్రు, ఈదప్ప, ఎడ్ల ఎల్లయ్య, రేగటి పూలమ్మ, రామనర్సమ్మ, సొసైటీ కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

# రైస్ మిల్లులో పనిచేసే హమాలీలకు దిన కూలీలు పెంచాలి



హుజూర్ నగర్ మార్చి 29 నిజం చెపుతాం న్యూస్ ఈనాడు పెరుగుతున్న నిత్యవసర ధరలకు అనుగుణంగా రైస్ మిల్లులో పనిచేసే రోజువారి దిన కూలీల రోజు కూలి 700/బిరూ, లు రూపాయలకు పెంచాలని మరియు ఆలయన్స్ పెంచాలని టి యెన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోజుపతి మిల్లర్స్ అసోసియేషన్ కోరినా రు ఈరోజు హుజూర్నగర్ లోని మిల్లర్ అసోసియేషన్ భవన్లో రైస్ మిల్ ది నకూలీల మొదటిసారిగా జరిగిన కార్మికుల సంఘాల మరియు మిల్లర్ అసోసియేషన్ జాయింట్ చర్చలు జరిగినాయి అని రోషపతి తెలిపినారు రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అగ్రిమెంట్లు గత సంవత్సరం డిసెంబర్ 31 2024 నాటికి పూర్తయినందున తిరిగి అగ్రిమెంట్ చేసుకొనుట కోసం గతంలో రెండు సార్లు కోరికల నోటు ఇవ్వటం జరిగింది. ఈరోజు జరిగిన చర్చలలో చర్చలు జరిగిన ఒక కొలిక్కి రాలేదు. రైస్ మిల్ డ్రైవర్ వేతనాలు చర్చిలు జరుగుతునాయి వారి వేతనాలు పెరిగినాక దినకూలీల రోజు వారి కూలి పెంచుతామని అనడంతో చర్చలు వాయిదా పడ్డాయి ఈ కార్యక్రమంలో మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీనరసింహారావు గజ్జి ప్రభాకర్ శ్రీనివాస్ రావు మరియు దిన కూలీల యూనియన్ టి ఎన్ టి సి అధ్యక్ష కార్యదర్శులు సాములు కోటమ్మ అమరవరపు స్వరూప రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు గుండెబోయిన వెంకన్న యాదవ్ మున్ని వీరమ్మ ఈ కార్యక్రమంలోతదితరులు పాల్గొన్నారు

# ప్రాథమిక పాఠశాలలో ఏక్ భారత్ శ్రేష్ట వేడుకలు



నేరేడుచర్ల మార్చి 29(నిజం చెపుతాం న్యూస్): ఎం.పీ.పీ ఎస్ పులగం బండ తండ పాఠశాలలో నూతన తెలుగు సంవత్సర వేడుకలు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సందర్భంగా ఘనంగా వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ వేడుకలలో విద్యార్థుల విద్యార్థినులు హర్యాన వేషధారణలో అలరించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎం.ఈ.ఓ సత్యనారాయణ రెడ్డి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బట్టు మధు తమ సందేశాన్ని ఇవ్వడం జరిగింది. పిల్లల యొక్క వేషధారణ ఎం.ఈ.ఓ. కొనియాడారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి శ్రీధర్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు శ్రీ ఉషారాణి మేడం శ్రీ వరప్రసాద్ అదే విధంగా జగనాథండ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్ పులగంబండ తండా పాఠశాలకు గేటు బహూకరణ దాత శ్రీ కట్ట శ్రీనివాస్ రెడ్డ ఈ సమావేశంలో పాల్గొనడం జరిగింది.

# తెలుగువారి తొలి పండగ... ఉగాది...

నిర్మల్ జిల్లా బ్యూరో, మార్చి 29(నిజం చెపుతాం)రుతువులు మారుతుంటాయి.... వాటితోపాటే అవి మనకు పంచిచ్చే అనుభూతులూ మారుతుంటాయి. అందుకే ప్రకృతి ఎప్పుడూ నిత్యనూతనంగా ఉంటుంది.శిశిరంలో మోడైపోయిన చెట్లన్నీ వసంతంలో చిగుళ్లు తొడిగి కొత్త సింగారాలొలుకుతుంటాయి. పచ్చగా కళకళలాడుతుంటాయి. రుతువుల్లో వసంతం మనోహరమైనదీ ఆహ్లాదకరమైనదీనూ. రుతువుల్లో వసంతరుతువు తానే అన్నాడు. శ్రీకృష్ణుడు. అందుకే సంవత్సర ఆరంభానికి దీన్నే కాలమానంగా తీసుకుని తొలిరుతువు గానూ చెబుతారు. అలాంటి వసంతంలో వచ్చే తొలి మాసం చైత్రం. తిథుల్లో తొలి గౌరవం పాడ్యమిది. బ్రహ్మ సృష్టి ఆరంభించినది ఈ చైత్ర శుద్ధ పాడ్యమినాడే అంటోంది బ్రహ్మపురాణం.అదే యుగాది. అన్నీ తొలిగా వచ్చే ఆ రోజే తెలుగువారి తొలిపండగ... ఉగాది!

### పంచాంగ శ్రావణం...

ఉగాది నాడు విధిగా పంచాంగ శ్రవణమూ ఉంటుంది. ఇందులోనూ పరమార్థముంది.ఇది మన ఖగోళశాస్త్రీయ దృక్కోణానికి అద్దంపట్టే సంప్రదాయం.ఎందుకంటే ఖగోళ స్థితిగతులను అనుసరించే పంచాంగాన్ని రూపొందిస్తారు.ఇందులో ఐదు అంగాలుంటాయి.

### ఐదు అంగాలు..

తిథి,వారం,నక్షత్రం, యోగం,కరణం లను పంచాంగం అంటారు.చంద్రుని నడకకు సంబంధించిన దితిథి.వారంలోని ప్రతిరోజునీ ఒకగ్రహానికి అధిదేవతగా భావించి ఆరోజును ఆగ్రహం పేరుతో పిలుస్తారు. రాశిచక్రంలోని 27నక్షత్రాల్లో ఏరోజున ఏనక్షత్రం దగ్గరకు చంద్రుడు వస్తే ఆరోజు ఆనక్షత్రం ఉన్నట్లు చెబుతారు. నక్షత్రరాశిలో సూర్యచంద్రులు ఉన్నట్లు భావించి యోగం లెక్కగడతారు.ఇకతిథిలోఅర్ధభాగం కరణం.ఇన్ని విషయాలు ఉన్నాయి కాబట్టే భవిష్యత్తు గురించి ముందే తెలుసుకుని అందుకు అనుగుణంగా నడుచుకోవడానికి ఇదిఉపయోగపడు తుంది.ముఖ్యంగా ఈఏడాది వాతావరణంఎలా ఉండబోతుందీ ఏయేపంటలు వేస్తేమంచిదీ వంటి విషయాలన్నీ రైతులు తెలుసుకుంటారు.కొన్నిప్రాంతాల్లో సాగుపనులనూ ఈరోజే లాంచనంగామొదలు పెడతారు.మనందరికీ తెలిసిన ఈ పద్ధతులే కాదు,ఉగాది నాడు ఆచరించేవి ఇంకాకొన్ని ఉ న్నాయి.ధ్వజారోహణం:వాకిట్లో ధ్వజాన్ని నిలిపి దానికి చిగుళ్లూ కొమ్మలూ కడతారు.దీన్నే బ్రహ్మధ్వజం అంటారు. బ్రహ్మదేవుడు సృష్టిని ఆరంభించాడనడానికి గుర్తుగాదీన్నినిలబెడతారు.. మహారాష్ట్రీయులు ఈఆచారాన్ని ఇప్పటికీ తప్పకపాటిస్తారు.




ఆకులూ పువ్వులతోరణాలతో ఇంటిని అలంకరిస్తారు.దవనోత్సవం:పరిమళపత్రమైనదవనం ఈకాలంలో ఏపుగాపెరుగుతుంది.అందుకే ఈపత్రంతో చైత్రశుద్ధ పాడ్యమి నుంచి పూర్ణిమ వరకూ బ్రహ్మదిదేవతలను పూజించాలని చెబుతారు. ఇది భూతబాధలనీ శరీరదుర్గంధాన్నీ హరిస్తుంది.ముఖ్యంగా దవనానికి వేసవితాపం నుంచి ఉపశమనం కలిగించే శక్తి ఉ ంది.ఈఆచారం వెనకున్న అసలు కిటుకు ఇదే.దవనంతో పాటు వసంతంలో విరివిగా పూసే మల్లెలకీ ఈశక్తి ఉంది. అందుకే మరువం,మల్లెలు కలిపికట్టే మాలలే ఈకాలంలో దేవతా విగ్రహాలకీ ఎక్కువగా అలంకరిస్తారు.

### ఉగాది పచ్చడి....

ఉగాది అనగానే అందరి మదిలో ముందుగా మెదిలేది ఉగాది పచ్చడి. ఈ రోజున గొప్పతనం అంతా ఉగాది పచ్చడి అంటే వేప పువ్వు పచ్చడిలోనే ఉంటుంది. షడ్రుచుల సమ్మేళనంతో తయారు చేసే ఉగాది పచ్చడికి ఆధ్యాత్మిక పరంగా కూడా ఎంతో ప్రాముఖ్యత ఉంది. అదే సమయంలో ఆరోగ్యం పరంగాను అంతే ఉన్నత స్థానాన్ని కలిగి ఉంది. ఉగాది పచ్చడిని తినడం వలన ఆరోగ్య ప్రయాణాలు అనేకం అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఉగాది ఋతు సంబంధ పండుగ ..కనుక తప్పనిసరిగా వేప పువ్వు పచ్చడిని తింటారు.

### ఉగాది పచ్చడి ఆంతర్యం..

కొత్త సహస్రాబ్ధికి ప్రారంభ శుభ సూచకంగా భావించే ఉగాది నుంచి ఏడాది పొడుగునా ప్రతి ఒక్కరి జీవితంలో ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను, ఆనంద విషాదాలను సమన్వయంతో, సానుకూల దృక్పథంతో స్వీకరించాలని తెలిజేసేదే ఉగాది పచ్చడి. షడ్రుచులు కలయిక వేప పువ్వు పచ్చడి. ఈ షడ్రుచుల పచ్చడిని తినడం వెనుక జీవిత సారం గోచరిస్తుంది. ఈ పచ్చడి మధురం(తీపి), ఆమ్లం(పులుపు), కటు(కారం), కషాయ(వగరు), లవణం(ఉప్పు), తిక్త(చేదు) రుచులు మిళితమై ఉంటాయి. తీపి సుఖ సంతోషాలను, పులుపు బాధలను, ఒగరు బంధాలను ఇలా ప్రతి ఒక్క పదార్థం శరీరానికి ప్రకృతికి మధ్య బంధాన్ని తెలియజేస్తుంది.

### ఉగాది శుభాకాంక్షలు...

పాఠకులకు,వీక్షకులకు,గ్రూప్ సభ్యులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు, అన్నదమ్ములకు అక్కాచెల్లెళ్లకు పెద్దలకు పిల్లలకు రేపు రాబోవు ఉగాది సందర్భంగా .....తీపి, చేదు కలగలిపినదే జీవితం.. కష్టం, సుఖం ఉంటేనే నిజమైన జీవితం.. ఆ జీవితంలో ఆనందోత్సాహాలని పూయించేందుకు వచ్చేదే ఉగాది.

**మీకు మీ కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులందరికీ శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగ శు భాకాంక్షలు.**

# దేశంలో సన్నబియ్యం పంపిణీ ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

## - తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న

తుంగతుర్తి మార్చ్ 29 నిజం చెపుతాందేశ చరిత్రలో మునుపేన్నను లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన పథకాన్ని ఏప్రిల్ ఒకటో తారీకున తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయబోతుంది. తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఒక్కొక్కరికి ఆరు కేజీల చొప్పున సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నందుకు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నీటిపారుదల. పౌరసరఫరాల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అనేక సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రజలకు ఒక్కొక్కటిగా అందించడం జరుగుతుంది. వీటిలో భాగంగానే మహిళలకు ఉచిత బస్సు



ప్రయాణం .200 యూనిట్ల ఉచిత కరెంటు .500 రూపాయలకే గ్యాస్ సిలిండర్. రైతులకు రెండు లక్షల రుణమాఫీ. రైతుల పండించిన పంటకు 500 రూపాయల బోనస్. ఏడాదికి 12 వేల రైతు భరోసా. 5 లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు. జూదం .డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం. ఎస్సీ వర్గీకరణ. బీసీ కులదరణ. అదేవిధంగా గ్రామాల్లో చూసినట్టయితే సిసి రోడ్ల నిర్మాణం.ఈ విధంగా చెప్పుకుంటూ పోతే అనేక సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్‌లి నాయకత్వంలో గతంలో ఎన్నడు లేనివిధంగా తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో మునుముందుకు సాగుతుంది.ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కలకోట్ల మల్లేష్ జిల్లా నాయకులు దాసరి శ్రీను మండల నాయకులు మంగళపల్లి నాగరాజు బొడ్డు వెంకట్

# ముఖ్యమంత్రి పర్యటన పోలీసు పటిష్ట బందోబస్తు. పరిశీలించిన ఎస్పీ

హుజూర్ నగర్ మార్చి 29 నిజం చెపుతాం న్యూస్ - బందోబస్తు ఏర్పాట్లు పూర్తి.- బందోబస్తులో 1500 మంది పోలీసు సిబ్బంది.- సభకు వచ్చే ప్రజలు, వాహనదారులు పోలీసు సూచనలు పాటించాలి మీటింగ్ ప్రాంగణానికి అన్ని మార్గాల్లో వాహనాలకు పార్కింగ్ ప్రదేశంకేటాయింపుకె.నరసింహ ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లాఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హుజుర్నగర్ పర్యటన సందర్భంగా సూర్యాపేట జిల్లా పోలీసు అన్ని రక్షణ ఏర్పాట్లు చేయడం జరిగినదని జిల్లా ఎస్పీ కె నరసింహ ఐపిఎస్ తెలిపినారు. హుజుర్నగర్ లో ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలను, మార్గాలు, సభా ప్రాంగణాన్ని, పార్కింగ్ ప్రదేశాలను, హెలిపాడ్ ప్రదేశాన్ని ఎస్పీ పోలీసు అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ 1500 పోలీసు సిబ్బంది రక్షణ బందోబస్తు నిర్వహిస్తారు అన్నారు. అన్ని ఏర్పాటు పూర్తి చేశామని, జిల్లా యంత్రాంగం, ఇతర శాఖల సిబ్బందితో సమన్వయంగా పని చేస్తామని అన్నారు. ముఖ్యమంత్రి సభకు వచ్చే వారి వాహనాల వల్ల ఎలాంటి ఇబ్బంది కలగకుండా, వాహనాలు ట్రాఫిక్ జామ్ అవకుండా చర్యలు తీసుకున్నాము. వాహనాల మళ్లింపు, వాహనాల పార్కింగ్ ప్రణాళిక చేశాం అన్నారు. సభాప్రాంగణానికి చేరుకునేలా అన్ని మార్గాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడం జరిగినది అన్నారుకార్యక్రమానికి వచ్చే వారు వారి యొక్క వాహనాలను ఆయా మార్గాల్లో ఏర్పాటుచేసిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి, మార్గం మధ్యలో పోలీసు వారి సూచనలు పాటించాలని అన్నారుఎస్పీ వెంట అదనపు ఎస్పీ నాగేశ్వరరావు, డీఎస్పీశ్రీధర్ రెడ్డి, హుజూర్నగర్ సీఐ



చరమంద రాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగభూషణం, పోలీసు సిబ్బంది ఉన్నారుపార్కింగ్ ప్రదేశాలకు చేరుకునేది ఇలా..- పాలకీడు, నేరేడుచర్ల, గరిడేపల్లి వైపుగా వచ్చే బస్సులు, ట్రక్కులు హుజూర్నగర్ టౌన్ ఇందిరగాంధీ చౌరస్తా నుండి కుడివైపుగా వెళ్లి సాయిబాబా థియేటర్, మైనారిటీ స్కూల్ ముందు నుండి వెళ్లి గ్రీన్-హుడ్ స్కూలు వెనకాల పార్కింగ్ ప్రదేశానికి చేరుకోవాలి.- పాలకీడు నేరేడుచర్ల గరిడేపల్లి నుండి వచ్చే కార్లు, ఆటోలు, ఇతర చిన్న వాహనాలు హుజూర్నగర్ టౌన్ ఇందిరాగాంధీ చౌరస్తా వద్ద కుడివైపుగా వెళ్లి, శాంతిస్తూపం నుండి ఎడమ వైపుగా కేసర్ కాలని (కామిశెట్టి రామయ్య నగర్) కాలనీ వద్ద ఏర్పాటు చేసిన ప్రదేశంలో పార్కింగ్ చేసుకోగలరమఠంపల్లి వైపుగా వచ్చే బస్సులు, ట్రక్కులు చౌటపల్లి, బక్కమంతుల గూడెం గ్రామాల మీదుగా వేపలసింగారం వైపు నుండి ఎడమ వైపు తిరిగి హుజూర్నగర్ బైపాస్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి వి పి ఆర్ వెంచర్ వద్ద పార్కింగ్ చేసుకోగలరు.మఠంపల్లి వైపుగా వచ్చే కార్లు జీపులు ఆటోలు ఇతర చిన్న వాహనాలు వేపల సింగారం వైపు నుండి ఎడమవైపుకు తిరిగి హుజూర్నగర్ బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపుకు తిరిగిన తర్వాత జె ఎస్ డి పిట్టల రవి వెంచర్ నందు పార్కింగ్ చేసుకోగలరు- చింతలపాలెం, మేళ్లచెరువు మండలాల వైపు నుండి వచ్చే బస్సులు, ట్రక్కులు వేప సింగారం ఎఫ్సీఐగోదాం మీదుగా హుజూర్నగర్ బైపాస్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎడమ వైపుకు తిరిగి వచ్చి కుడివైపు వి పి ఆర్ వెంచర్ కాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోగలరు.- చింతలపాలెం, మేళ్లచెరువు వైపు నుండి వచ్చే కార్లు, జీపులు, ఆటోలు వేపుల సింగారం ఎఫ్ సి ఐగోదాం మీదుగా హుజూర్నగర్ బైపాస్ లో గల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి ఎడమవైపుకు వచ్చిన తర్వాత జె ఎస్ డిమరియు పిట్టల రవి వెంచర్ కాళి ప్రదేశంలో వాహనాలు పార్కు చేసుకోగలరు మోతే, నడిగూడెం, మునగాల, అనంతగిరి, కోదాడ పట్టణం మొదలగు ప్రాంతాల నుండి వచ్చే బస్సులు, ట్రక్కులు హుజూర్నగర్ ఎన్ ఎస్ వి కాలువ ఎడమవైపు బైపాస్ మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి కుడివైపు వచ్చి వి పి ఆర్ వెంచర్ కాళీ ప్రదేశంలో పార్కింగ్ చేసుకోవచ్చు. - మోతే, నడిగూడెం, మునగాల, చిలుకూరు, కోదాడ టౌన్ నుండి వచ్చే కార్లు జీపులు హుజూర్నగర్ ఎన్ఎస్పికాలువ ఎడమవైపు మీదుగా ఎమ్మెల్యే కాంప్ ఆఫీస్ నుండి కుడివైపుగా వచ్చి జె ఎస్ డిమరియు పిట్టల రవి వెంచర్ కాళీ ప్రదేశంలో వాహనాలు పార్కింగ్ చేసుకోగలరు

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

హుజూర్ నగర్ మార్చి 29 నిజం చెపుతాం న్యూస్వాసవి వనిత క్లబ్ లెజెండు హుజూర్ నగర్ వారి ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం దాతల సహకారంతో 350 మందికి జరిగింది వాసవి క్లబ్ అధ్యక్షుడు కరాలపాటి పాపారావు ప్రధాన కార్యదర్శి వీరవల్లి వెంకటేశ్వర్లు కోశాధికారి ఉప్పల వెంకటేశ్వర్లు వాసవి వనిత క్లబ్ అధ్యక్షులు పోలిశెట్టి ఝాన్సీరాణి కార్యదర్శి టిపిరిశెట్టి ప్రవళిక వాసవి క్లబ్ సభ్యులు ఓరుగంటి నాగేశ్వరరావు దాస నాగేశ్వరావు పోలిశెట్టి వెంకటేశ్వర్లు మట్టపల్లి శ్రీమన్నారాయణ ఉప్పల రమేష్ కనమర్లపూడి మురళి భూపతి వీరేశం వెచ్చ మాధవ్ తిపిరిశెట్టి హరీష్ ఉప్పలంచు సతీష్ బూరుగు శ్రీనివాసరావు అత్తులూరి నరసింహారావు స్వామి గోపి చేపూరి లక్ష్మణ్ (వీడియో) గుడిపాటి ప్రవీణ్ ఆరేటి వెంకటలక్ష్మి చల్ల నిత్యశ్రీ భూపతి శృతి చేపూరి పావని చిలంచర్ల గీత భూపతి వరలక్ష్మి గుడిపాటి రాజేశ్వరితదితరులు పాల్గొన్నారు



# ముఖ్యమంత్రి సభకి కోదాడ నుండి వేలాదిగా తరలి రావాలి



## - పేదవారి ఆకలి తీర్చే సన్నబియ్యం పంపిణి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

కోదాడ, మార్చి 29 (నిజం చెపుతాం)కోదాడ శాసన సభ్యురాలు నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఉగాది పర్వదినాన పేదల ఆకలి తీర్చే సన్నబియ్యం పంపిణి కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శనివారం హుజూర్ నగర్ ముఖ్యమంత్రి సభ ఏర్పాట్లపై కోదాడలో ఎమ్మెల్యే గారి ఇంట్లో కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హుజూర్ నగర్ నుండి రాష్ట్ర ప్రజలకి సన్నబియ్యం పంపిణి అందించటం చాలా సంతోషం అని తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పౌర సరఫరాల శాఖ కి మంత్రిగా బాధ్యత వహించటంతో మంత్రి ఆహానం మేరకు ఉగాది రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుజూర్ నగర్ వస్తున్నందున ఎక్కువ మొత్తంలో కార్యకర్తలు హాజరై ముఖ్యమంత్రి గారికి స్వాగతం పలకాలని తెలిపారు.గత పది రోజులనుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎస్ ఎల్ బి సి పై సమీక్ష నిర్వహిస్తూ,మంత్రిగా అసెంబ్లీ లో సభ్యులు అడిగే ప్రశ్నలకి సమాధానం చెపుతూ, హుజూర్ నగర్ లో సభ ఏర్పాట్లు చూసుకుంటూ,దేవాదుల ప్రాజెక్ట్ సమావేశాలు నిర్వహిస్తూ ఇలా క్షణం తీరిక లేకుండా రాష్ట్ర ప్రజల అభివృద్ధి,సంక్షేమం కోసం నిరంతరం కష్టపడుతున్నారని మన నాయకుడి లాగానే మనం కష్టపడి కోదాడ నియోజకవర్గం నుండి ఎక్కువగా మొత్తంలో కార్యకర్తలు హాజరు కావాలని తెలిపారు.ఉదయం ఉగాది పండుగ కుటుంబ సభ్యులతో కలిపి జరుపుకొని సాయంత్రానికి కుటుంబ సభ్యులతో ముఖ్యమంత్రి గారి సభకి హాజరు కావాలని, ముఖ్యంగా మహిళలు పేరు మీదనే సన్నబియ్యం పంపిణి చేయటం జరుగుతుంది కాబట్టి మా మహాలక్ష్మి లు ఎక్కువ హాజరు కావాలని వారికోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న, పి సి సి డెలిగేట్ మెంబర్ లక్ష్మీనారాయణ రెడ్డి,జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మండల అధ్యక్షులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ..

**- ఉగాది పండగ రోజున పేదలకు సన్న రేషన్ బియ్యం పథకం ప్రారంభం.**
**- పౌరసరఫలాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో.**
**- నేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం.**

నేరేడుచర్ల మార్చి 29 (నిజం చెపుతాం న్యూస్) నేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త సమావేశంలో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు భారీగా జనం తరలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పేద ప్రజలకు సన్నరేషన్ బియ్యం పథకం ప్రారంభం ఉగాది పండుగ రోజున హుజూర్నగర్ నియోజకవర్గ హాలో భారీ



బహిరంగ సభలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల కు సన్న రేషన్ బియ్యం పంపిణీ పథకం ప్రారంభం జరుగును. మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉగాది పండగ రోజు ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు తరలిరావాలని మండల పట్టణ కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు అనుబంధ సంఘాల వారు తరలి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొనతం చిన్న వెంకటరెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల సందీప్ రెడ్డి మాజీ జెడ్పిటిసి రాపోలు నరసయ్య మాజీమున్సిపల్ చైర్మన్ బచ్చలకూరి ప్రకాష్ మార్కెట్ వైస్ చైర్మన్ సురేష్ రెడ్డి పాలకీడు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు మోతిలాల్ నరసింహారావు జితేందర్ రెడ్డి నేరేడుచర్ల మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ కౌన్సిలర్లు మాజీ ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం

కోదాడ రూరల్ న్యూస్ న్యూస్ గుడిబండ, మార్చి 29 ( నిజం చెపుతాం )తేదీ. 29 -03-2025 న సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో కోదాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి నివాసము నందు కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశం కోదాడ మండల వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల మరియు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా మండలం పరిధిలో ఉన్న వివిధ గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కలిసి మాట్లాడుతూ, ఈ ప్రపంచంలో ఏ దేశంలో గాని, ఏ రాష్ట్రంలో గాని అమలు చేయని మహత్తరమైన ఒక సంక్షేమ పథకం. తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి సన్న బియ్యం చౌక దుకాణాల ద్వారా పంపిణీ చేసే కార్యక్రమం మొట్టమొదట తెలంగాణ రాష్ట్రంలో మన కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యంగ్ డైనమిక్ లీడర్ శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మన ప్రియతమ నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, నిరంతరం మన నియోజకవర్గాల అభివృద్ధి కొరకు శ్రమిస్తూ ఈ దేశంలోనే కాదు ఈ రాష్ట్రంలో ఈ రెండు నియోజకవర్గాలను ఆదర్శ నియోజకవర్గాలుగా అన్ని విధాలుగా తీర్చిదిద్దాలని మంచి ఆలోచనతో ముందుకు సాగుతున్న తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల మరియు ఆహార, పౌరసరఫరాల శాఖల మంత్రివర్యులు శ్రీ నలమాధ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియు మన కోదాడ నియోజక వర్గం శాసన సభ్యురాలు అయిన అమ్మ, మన అమ్మ, నిరంతరం ప్రజల మధ్యలో ఉండి, ప్రజల యొక్క ఆర్థికంగా, సామాజికంగా, సాంఘికంగా, అన్ని విధాలుగా ఈ నియోజకవర్గ యొక్క ప్రజల కష్ట సుఖాలను నిత్యం తెలుసుకుంటూ ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నానంటూ నిరంతరం మన కోదాడ నియోజకవర్గం అభివృద్ధి కోసం పాటుపడుతున్న మన తల్లి శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి వారు ఆధ్వర్యంలో తేదీ 30-03-2025 న హుజూర్నగర్ పరిధిలో గల శ్రీ రామస్వామి గుట్ట సమీపంలో రాజీవ్ ప్రాంగణం ఆవరణలో ఈ సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమాన్ని చాలా ఉత్సాహంగా, విజయవంతంగా, ప్రారంభోత్సవం చేయాలని వారు నిర్ణయించినారు. ఈ కార్యక్రమానికి మన నియోజకవర్గ పరిధిలో ఉన్న కోదాడ మండలం అన్ని గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళలు, రాజకీయ ప్రముఖులు, ప్రతి ఒక్కరూ సకాలంలోఈ సభ ప్రాంగణముకు చేరుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా ప్రతి ఒక్కరిని పేరు పేరునా కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోగల గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీ చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కోదాడ





పిఎసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నల్లజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, అమర్నాయిని వెంకటేశ్వరరావు, మందడపు శేషు, సుభాష్ రెడ్డి, అంబేద్కర్, సీతారాం రెడ్డి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన సాముల రాంరెడ్డికి ఆత్మీయ సన్మానం..



హుజూర్ నగర్ మార్చి 29 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఎన్నికైన సామల రామ్ రెడ్డికి శనివారం .హుజూర్నగర్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మీయ సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ హుజూర్నగర్ అసోసియేషన్ చరిత్రలో అత్యధికంగా అధ్యక్షుడిగా పనిచేసి ప్రజల ఆదరభిమానులు పొందుతున్న రామ్ రెడ్డి మునుముందు మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, అత్యధిక సార్లు అధ్యక్షుడిగా పని చేస్తూనే... తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులుగా ఎన్నికై భక్తులకు స్వామివారి దర్శనాన్ని ఇప్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, టి పి సి సి అధికార ప్రతినిధి అల్లం ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఈడ్పుగంటి సుబ్బారావు, టిపిసిసి సభ్యులు దొంగరి వెంకటేశ్వర్లు, కె నాగేశ్వరరావు, పారుపల్లి చంద్రశేఖర్, పాల్గొన్నారు

# కోదాడలో ఘనంగా టిడిపి ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

**- తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో మార్పులు-**
**- టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్-**

కోదాడ, మార్చి 29 (నిజం చెపుతాం)తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే సమాజంలో పెను మార్పులు వచ్చాయని, పేదలకు సంక్షేమ పథకాలు లభించాయని తెలుగుదేశం పార్టీ కోదాడ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి ఓరుగంటి ప్రభాకర్ అన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కోదాడ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కోదాడ పార్టీ కార్యాలయం నుంచి మోటార్ సైకిల్ ర్యాలీగా బయల్దేరి, మునిసిపాలిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి మరియు ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రంగా థియేటర్, హుజూర్‌నగర్ రోడ్ మీదుగా పార్టీ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ కొనసాగింది.అనంతరం కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పనిచేసిన వారిని సన్మానించారు. తదనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ, పేదలకు రూ.2 కిలో బియ్యం అందించడం, మండల వ్యవస్థ ఏర్పాటు చేయడం, జనతా వస్త్రాలు, పక్కా భవనాలు అందించడం వంటి కార్యక్రమాలతో తెలుగుదేశం పార్టీ పేదల మనసుల్లో స్థానం సంపాదించిందని చెప్పారు. మహిళలకు ఆస్తిలో హక్కు కల్పించడం, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు అమలు చేయడం, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు శాసనసభ, పార్లమెంటులో ప్రాతినిధ్యం కల్పించడం వంటి అద్భుతమైన సంస్కరణలు తెచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు.తెలుగుదేశం పార్టీ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ



పథకాలను నేటి పాలకులు కూడా అమలు చేస్తున్నారంటే, తెలుగుదేశం ప్రవేశపెట్టిన విధానాలు దీర్ఘకాలిక ప్రయోజనాలను కలిగించేలా ఉండేలా రూపొందించబడ్డాయని అన్నారు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన నాయకులు ఎన్టీఆర్, చంద్రబాబు అని చెప్పారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు జానపనేని కృష్ణా రావు, మొతే మండల మాజీ అధ్యక్షులు దోసపాటి రాములు, గుడిపూడి వెంకటరమణ, వేమూరి సురేష్, అమరావరపు శ్రీమన్నారాయణ, గద్దె వెంకటేశ్వర్ రావు, గోపిదేశి వివేకానంద, డా. పూర్ణ శంకర్, చల్ల గురవయ్య, గౌని శ్రీనివాసగౌడ్, వసంతకుమార్, వేమూరి నరసింహారావు, భగత్, తాళ్లపాక బాబు, నాగరాజు, పుల్లారావు, మరీదు ఉపేందర్, భాస్కర్, సైదులు, కొవ్వూరి ఓబయ్య, ఉపేందర్, శ్రీవాస్తవ తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి మార్చి 29 (నిజం చెపుతాం)** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే పేదలకు స్వాతంత్రం లభించిందని తెలుగుదేశం పార్టీ హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి మండవ వెంకటేశ్వర్లు గౌడ్ అన్నారు. శనివారం రోజు తెలుగుదేశం పార్టీ 43 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం అభివృద్ధి చెందిందంటే తెలుగుదేశం పార్టీ ద్వారానే సాధ్యపడిందన్నారు. నాటి పాలకులు తెలంగాణ ప్రాంతాన్ని విస్మరిస్తే ఎన్టీఆర్, చంద్రబాబు లు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేదల కోసం పేదలను ఆదుకున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే ఈ ప్రాంతంలో విద్య, వైద్య, ఉపాధి అవకాశాలు లభించాయన్నారు. తెలంగాణలో మిగులు బడ్జెట్ ఉందంటే తెలుగుదేశం చేసిన అభివృద్ధి కారణంగానే సాధ్యపడిందన్నారు. అనగారిన వర్గాల పార్టీ అయినా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కీసరి నాగయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చల్లా వంశీ, పార్లమెంట్ నాయకులు పోలాగాని సురేష్ గౌడ్, ఎస్టి సెల్ నాయకులు గుగులోతు రవి నాయక్ హుజూర్నగర్ పట్టణ నాయకులు తమ్మిశెట్టి రాములు, గ్రామ నాయకులు మామిడి వెంకన్న గౌడ్, నరసింహ, రాములు తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టు శంకర్ అరెస్ట్ హేయమైన చర్య

**-రాపోలు నవీన్ కుమార్**

గరిడేపల్లి మార్చి 29 (నిజం చెపుతాం) గరిడేపల్లి మండల కేంద్రం నందు హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ ప్రజల పక్షాన పోరాడుతున్న తెలంగాణం శంకర్ గౌడ్ ను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం కాంగ్రెస్ నేతల చిట్టాను బయటకు తీస్తున్న జర్నలిస్టు శంకర్ పట్ల ప్రభుత్వం నిరంకుశ వైఖరిని నశించాలి. వాస్తవాలను ప్రజలకు చూపిస్తున్న జర్నలిస్టులపై దాడులు సమంజసమా? జర్నలిస్టుల అరెస్టుపై వెంటనే తెలంగాణ డిజిపి ప్రెస్ మీట్ పెట్టి ప్రజలకు సమాధానం చెప్పాలి తెలంగాణలోని జర్నలిస్టులపై దాడులు ఆపకుంటే ప్రత్యక్ష కార్యాచరణ రూపొందించి తెలంగాణ వ్యాప్తంగా జర్నలిస్టులకు రక్షణగా నిరసన కార్యక్రమాలను చేస్తాం అని మాట్లాడారు



# సాంకేతిక లోపాలపై కలెక్టర్‌తో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే

**- రెవిన్యూ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే “వీర్లపల్లి శంకర్”**

షాద్ నగర్ నిజం చెపుతాం మార్చ్ 29 రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి, ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకునే యువత వార్షిక ఆదాయం, కుల తదితర దృవపత్రాల జారీ ప్రక్రియను అధికారులు వేగవంతం చేయాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. శనివారం ఫరూక్ నగర్ మండల రెవెన్యూ కార్యాలయాన్ని ఎమ్మెల్యే శంకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా యువత ఉపాధి కోసం రాజీవ్ యువ వికాసం పథకాన్ని రూపొందించి దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ సందర్భంగా యువకులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడానికి వేలాదిగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం వార్షిక ఆదాయ ధ్రువపత్రాలు, కుల తదితర సర్టిఫికెట్లను పొందడానికి కార్యాలయానికి వస్తున్నారు. ఈ నేపథ్యంలో ధ్రువపత్రాల జారీకి చాలా సమయం పడుతుందని, తమకు నిర్లక్ష్యం జరుగుతుందని యువత కొందరు ఎమ్మెల్యే కార్యాలయానికి మొరపెట్టుకోగా దీనిపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే అసలు కార్యాలయంలో ఎందుకు ఇంత ఆలస్యం జరుగుతుందన్న విషయాలను స్వయంగా తెలుసుకోవడానికి “కార్యాలయానికి కదలి వచ్చారు”. ఈ సందర్భంగా స్థానిక తహసిల్దార్ పార్థసారధిని ఏం జరుగుతుందని? ప్రశ్నించారు. ధ్రువ పత్రాల జారీ ప్రక్రియలో ఎందుకు ఆలస్యం? జరుగుతుందని సిబ్బందిని ప్రశ్నించారు. వారం రోజుల్లో దాదాపు 1249 దరఖాస్తులు వార్షిక ఆదాయం ఇతర దృవ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్నారని అయితే వీటిని వేగవంతంగా ఇచ్చేందుకు సిబ్బంది అహర్నిశలు పనిచేస్తున్నారని ఎమ్మెల్యేకు సూచించారు. అయితే సాంకేతిక లోపాలతో సర్వర్ డౌన్ అవుతుండడంతో ధృవ పత్రాల జారీకి కొంత జాప్యం జరుగుతుందని అధికారి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంటనే రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డికి ఫోన్ లో మాట్లాడారు. రాజీవ్ యువ వికాస్ కార్యక్రమం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రభుత్వం చేపడుతుందని యువత ఎందరో దీనిని సద్వినియోగం చేసుకోవడానికి ధ్రువ పత్రాల కోసం కార్యాలయానికి వస్తున్నారని సాంకేతిక



లోపాలను సవరించి వెంటనే యువత దరఖాస్తు చేసుకునే అంశాలపై దృష్టి పెట్టిందని వారికి తగిన సమయంలో సర్టిఫికెట్లను అందజేయాలని ఎమ్మెల్యే కలెక్టర్ ను కోరారు. దీంతో కలెక్టర్ సాంకేతికంగా ఏర్పడిన సమస్యలను వెంటనే అధిగమించి అన్ని కార్యాలయాల్లో యువతకు సకాలంలో సర్టిఫికెట్లు అందజేసే విధంగా కృషి చేస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# జనగాం జిల్లా కేంద్రంలో టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జనగాం జిల్లా మార్చి 29(నిజం చెపుతాం):జేరిపోతుల కుమార్ అధ్యక్షతన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పట్టణ మాజీ అధ్యక్షులు కొత్తపల్లి సమ్మయ్య విచ్చేసి జిల్లా కేంద్రంలో ఆర్ %౮% బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న పార్టీ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు నినాదంతో 29 మార్చి 1982 తెలుగుదేశం పార్టీ తెలంగాణ గడ్డపై హైదరాబాదు నడిబొడ్డున ఎన్టీఆర్ స్థాపించారు చైతన్య రథం పై సుడిగాలి పర్యటన చేసి తొమ్మిది నెలల్లో అధికారంలోకి తెచ్చారు. తెలుగుదేశం పార్టీ సంస్కరణల వల్లే తెలంగాణలో స్వేచ్ఛ స్వతంత్రాలు పటేల్ పట్వారి వ్యవస్థ నిర్మూలన తెలంగాణలో బడుగు బలహీన వర్గాలకు స్వేచ్ఛ మండలిక వ్యవస్థ ద్వారా ప్రజల వద్ద పాలన స్థానిక సంస్థల ఎన్నికలు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు ఎస్సీ ఎస్టీ ముస్లిం మైనార్టీల సంక్షేమానికి ఎన్నో విన్నిత పథకాలు ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు మహిళా సాధికారతకు కృషి మహిళా ప్రతీకంగా రిజర్వేషన్ కల్పించి రాజకీయంగా సామాజికంగా ప్రోత్సహించారు డ్వాక్రా గ్రూపులు సంఘాలు సాయం సహక కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళలకు ఆర్థికంగా బలపరిచాము పేద ప్రజలకు రేషన్ కార్డులు ఇళ్ల స్థలాలు పెన్షన్ ఆదరణ ముందడుగు చేయుట సంక్షేమ పథకాలన్నీ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ద్వారా వచ్చినవే రెండు రూపాయల కిలో బియ్యం విద్య వైద్యం అధిక ప్రాధాన్యత కల్పించిన పార్టీ తెలుగుదేశం పార్టీని అని మాట్లాడారుఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పర్వాల శ్రీనివాస్అకుల. దుర్గాప్రసాద్ రొండ్ల,ఎల్ల రెడ్డి ఏం డి సిరాజ్ కోర్నెపాక ఉపేందర్ కొత్తపల్లి. ధనసాగర్



ఆకుల శ్రీనివాస్ సుద్దాల. సురేష్ ఆంజనేయులు పాలమకుల. కుమార్

# గచ్చిబౌలి స్టేడియంలో ఘనంగా 4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ ముగింపు పోటీలు..

**- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**



శేరిలింగంపల్లి, మార్చి 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – శరిలింగంపల్లి లోని గచ్చిబౌలి స్టేడియంలో తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు స్పోర్ట్స్ అథారిటీ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన "4వ కియో నేషనల్ కరాటే ఛాంపియన్షిప్" పోటీల ముగింపు కార్యక్రమంలో టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, మాదాపూర్ కార్పొరేటర్ జగదీశ్వర్ గౌడ్ పలువురు ప్రముఖులతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కరాటేలో గెలుపొందిన వారికీ మెడల్స్, అవార్డులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాల్ యాదవ్ తెలంగాణ కరాటే అసోసియేషన్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ మినీ శిల్పారామం లో ఉగాది వసంతోత్సవాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్ మార్చి 29 (నిజం చెబుతా%శీ%)ఉప్పల్ మినీ శిల్పారామం లో నాలుగు రోజుల ఉగాది వసంతోత్సవాలు శనివారం నుండి ప్రారంభమయ్యాయి శనివారం కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు ఎంతగానో అలరించాయి. నాట్య గురువులు కుమారి శివగంగ, కుమారి గోపిక, కుమారి మనీష, కుమారి మేఘ, కుమారి శ్రీలక్ష్మి శిష్య బృందం కూచిపూడి భరతనాట్యా ప్రదర్శనలో శ్లోకమాల, శ్రీ విఘ్న రాజాం భజే, పుష్పాంజలి, శ్లోకాంజలి, స్వాగత కృష్ణ, అలరిపు, జతిస్వరం, జగన్మోహన్నే, కలియుగ వారాంతం, కథనకుతూహలం తిల్లాన , మంగళం అంశాలను ప్రదర్శించి మెప్పించారు. ఉగాది పండుగ పురస్కరించుకొని ఉప్పల్ మినీ శిల్పారామం లో జ్యోతిష్యులు జల సోమనాథ శాస్త్రి చే పంచాంగ పఠనం సాయంత్రం 5 .45 నిమిషాలకు, తరువాత రమాదేవి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఏర్పాటు చేయడం జరిగింది.

# రామంతాపూర్ లో బస్తీ దావఖానా కొరకు వినతి



**-హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ను కలిసిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి.**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్కార్ట్ 29 (నిజం చెబుతా%శీ%) శనివారం రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి కమిషనర్ హెల్త్ %౮% ఫ్యామిలీ వెల్ఫేర్ శ్రీ కన్నన్ ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా రామంతాపూర్ రాజేంద్ర నగర్ లో కమిటీ హాల్ బస్తీ దావఖానా పనులు దాదాపు పూర్తి అయిందని, వెంటనే బస్తీ దావఖానా ప్రారంభించాలని కోరారు. డివిజన్ లో బస్తీ దావఖానా లలో డాక్టర్లు, మందులు అందుబాటు లో ఉండట్లేదని ఉండేలా చూడాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కన్నన్ మాట్లాడుతూ వెంటనే మేము ఇచ్చిన బస్తీ దావఖానాలను మంజూరు చేస్తామని చెప్పడం జరిగింది. డాక్టర్లు వైద్య సిబ్బందికి బయోమెట్రిక్ అటెండెన్స్ అన్నారు. ఈ కార్యక్రమం లో మల్కాజ్గిరి కార్పొరేటర్ బండారు శ్రావణి పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని చందానగర్ సర్కిల్ డి.సి కి వినతి.



శేరిలింగంపల్లి, మార్చి 29 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – చందానగర్ సర్కిల్ పరిధిలో గల గౌతమినగర్ విజయ రాఘవ రెడ్డి రెసిడెన్సీ పక్కన గల స్థలాన్ని కసిరెడ్డి భాస్కర్ రెడ్డి అనే వ్యక్తి రోడ్డు పక్కన గల కొంత స్థలాన్ని ఆక్రమించి ఎలాంటి అనుమతులు లేకుండానే అక్రమంగా రెండు గదుల నిర్మాణాన్ని చేపట్టడని వాటి పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మిరియాల రాఘవరావు చందానగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కు పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఇదే స్థలంలో గత%శీ%లో నిర్మాణం చేపట్టగా అప్పుడు మున్సిపల్ అధికారులు నిర్మాణాన్ని అడ్డుకుని ఆపివేసినట్లు పేర్కొన్నారు. ఇప్పుడు రెండు రోజుల క్రితం నుండి మళ్ళీ నిర్మాణాన్ని ప్రారంభించారు . దౌర్జన్యంగా, ధన బలం, అధికార బలం తో ఎలాంటి పర్మిషన్ లేకుండా చేపడుతున్న నిర్మాణాన్ని వెంటనే అడ్డుకొని తగిన చర్యలు తీసుకోవాలని మిరియాల రాఘవరావు డిమాండ్ చేశారు.

# ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ తో అవగాహనా ఒప్పందం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 29 (నిజం చెబుతా%శీ%)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ లో ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ సౌజన్యంతో సివిల్ సర్వీసెస్ పరీక్షలపై అవగాహనా సదస్సు జరిగింది. కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సుకి ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ సభాధ్యక్షత వహించగా ట్వంటీ ఫస్ట్ సెంచరీ ఐఏఎస్ అకాడమీ చైర్మన్ కృష్ణప్రదీప్, సిఇఓ విశ్వనాథ్, డైరెక్టర్ డా. భవానీ శంకర్ అతిథులుగా విచ్చేశారు. ప్రిన్సిపాల్ డా.కె.విజయ్ కుమార్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులంతా యుపిఎస్సి పరీక్షలపై అవగాహన పెంపొందించుకోవాలని, ఈ సదవకాశంని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కృష్ణప్రదీప్ దేశసేవ చేయాలనుకునే వారంతా సివిల్స్ వైపు ఆలోచన చేయాలని కోరారు. డా.భవానీ శంకర్ సివిల్స్ పరీక్షపై, ఆప్షనల్స్ ఎంపికపై అవగాహన కల్పించారు. కెరీర్ గైడెన్స్ సెల్ తరఫున ప్రిన్సిపాల్, సిఈఓ విశ్వనాథ్ సివిల్ సర్వీసెస్ ఫౌండేషన్ కోర్స్ గురించి అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. సివిల్స్ పరీక్షపై అవగాహన కల్పించే పుస్తకాలను ముఖ్య అతిథి కృష్ణప్రదీప్ కళాశాల గ్రంథాలయం కోసం అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రవిప్రసాద్, డా.కెరీర్ గైడెన్స్ సెల్ సమన్వయ కర్త డా.జి.తిరుపతయ్య, సభ్యులు పి.విజయ్ కుమార్, డా.ఆర్ చంద్రసాగర్, డా. వి.చంద్రకళ, పి.వెంకటేశ్వర్లు, జి.మమత డా.సిహెచ్ సత్యనారాయణ, జె.విశ్వనాథ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# బార్ అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ఘన సన్మానం...



నారాయణపేట జిల్లా ప్రతినిధి మార్చి29 (నిజం చెవుతాం),నారాయణపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామాజీ వరుసగా 5వ సారి ఎన్నిక కావడం పట్ల శుక్రవారం వి ఎచ్ పి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రాంబాబు ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మా నించారు.ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఏక ధాటిగా 5 సార్లు బార్ అసోసియేషన్ అధ్య క్షుడు,ఉపాధ్యక్షులుగా దామోదర్ గౌడ్,నందు నామాజీ ఎన్నిక కావడం న్యాయ వాదు లకు వారి పట్ల ఉన్న నమ్మ కానికి అద్దం పడుతుందన్నా రు.వారికిశుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యాయవా దులు కర్నన్న గౌడ్,రామచంద్రయ్య, ఖి రెడ్డి, ప్రవీణ్ నామా జీ,విజయభాస్కర్,శ్రీకాంత్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# మానవ పౌర హక్కుల దినోత్సవం...



గండిపేట్ మార్చి 29 (నిజం చెపుతాం): మానవ పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా లంగర్ హౌస్ హరిదాసు పుర లో గోల్కొండ మండల తహసిల్దార్ డి అహల్య బస్తీ వాసులతో సమావేశం లో పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో హరిదాసు పుర బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షులు భోగి మహేష్, సెక్రటరీ డి శ్రీకాంత్, వినోద్, దేవరాజు, ఉమాపతి, యువరాజు, మహేష్, అరవింద్, రాజేష్ పాల్గొనడం జరిగింది.

# మతసామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చి 29 (నిజం చెబుతాం) ఉప్పల్ నియోజకవర్గం మల్లాపూర్ డివిజన్ దుర్గ నగర్ లో ఇఫ్తార్ విందు లో పాల్గొన్న ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి. పవిత్ర రంజాన్ మాసం, ఉపవాస దీక్షల్లో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మత సామరస్యానికి ప్రతీక అని పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మల్లాపూర్ దుర్గ నగర్ మస్జీద్ ఈ జమాల్ మసీద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి, ఉపవాస దీక్ష విరమింప చేశారు.అనంతరం పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాలు చెప్పేది ఒకటేనని మనుషులంతా సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.అనంతరం మైనారిటీ సోదరులకు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ఎండి.నయీమ్,అల్తాఫ్ జాఫర్ ఫాస్టిద్దీన్ మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కప్పర సాయి కిరణ్ గౌడ్ నెమలి అనిల్ ,కోయగూర బాలరాజ్ శ్రీకాంత్ రెడ్డి పీజీ సుదర్శన్ పర్వతాలు ముజీబ్ జఫ్ఫార్ ,రఫీ ,షఫీ ,జానీ భాయ్ రాజేష్ జేయంత్ ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎం.సి.ఐ.బి.ప్రపంచ డ్యాన్స్ అవార్డు గ్రహీత శేఖర్ పుట్టిన రోజు

**- 200 మంది నిరుపేదలకు అన్నదానము**

మార్చ్ 29 ఉరుకొండ నిజం చెపుతాంకల్వకుర్తి పట్టణంలో శేఖర్%౮%డాన్స్ మాస్టర్%౮% నేషనల్ క్రైమ్ ఇన్వస్టిగేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ నిధులు నిర్వహిస్తున్న శేఖర్ పుట్టిన రోజు శనివారం కల్వకుర్తి పట్టణంలో తిలక్ నగర్ కాలనీ మరియు దేవరకొండ రోడ్డు వద్ద గల నిరుపేద కుటుంబాలకు అన్నదానకార్యక్రమంనిర్వహించడం జరిగింది.దాదాపు అన్నదాన కార్యక్రమంలో 200 మంది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా శేఖర్ మాట్లాడుతూ మాట్లాడే పెదాల కన్నా సహాయం చేసే మనసు చాలా గొప్పదని ఆ సంకల్పంతో గత కొన్ని సంవత్సరాల నుండి డాన్స్ మాస్టర్ మరియు జర్నలిస్టుగా కొనసాగుతూ నేషనల్ క్రైమ్ ఇన్వస్టిగేషన్ బ్యూరో డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ గా నిధులు నిర్వహిస్తున్నానని.నివారం తన పుట్టిన రోజు సందర్భంగా శేఖర్ స్వచ్ఛందంగా పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఒక పూట ఒక నిరుపేద కుటుంబానికి ఆకలి తీర్చడానికి తనవంతుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందనిఆయన అన్నారు

# కాలభైరవ ఆలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మార్చ్ 25 (నిజం చెబుతాం )కాలభైరవ మందిరం ఉప్పల్ బాగాయత్ నందు శ్రీ కాళీ సమేత కాలభైరవ స్వామి మందిరంలో కొత్త అమావాస్య సందర్భంగా విశేషమైన పూజలు అశేష భక్తజన మధ్యన జరిగాయి, ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం అమావాస్య సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక హోమాలలో అనేకమంది భక్తులు పాల్గొని కాలభైరవని ఆశీస్సులు పొందారు అనంతరం చింతకింది పెద్ద రాములు సుభద్రమ్మ, కమ్మ లక్ష్మణ్ ( రంగు) శివయ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఎంపీ ఈటెల రాజేందర్ వారి చేతుల మీదుగా వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు, అనంతరము ఆలయ అర్చకులు కన్నయ్య పంతులు రామకృష్ణ పంతులు భక్తులకు తీర్థ ప్రసాదాల తో పాటు కాలభైరవుని దీవెనలను అందించారు, ఈ కార్యక్రమంలో కాలభైరవ దేవస్థానము కమిటీ సభ్యులు కొంచెం ఇది శివయ్య కమ్మ లక్ష్మణ,షామీర్పేట్ వినోద్ రెడ్డి పొట్లూరు ఉపేందర్ రమాకాంత్ రెడ్డి బొమ్మల సుధాకర్ షామీర్పేట్ రాకేష్ రెడ్డి, రెడ్డిగారు సంజీవరెడ్డి, చింతకింది నరసింహారెడ్డి, ఏలూరు నర్సింహారెడ్డి, కాలభైరవుని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ముస్లిం సోదరులకు రంజాన్ తోఫాలు అందజేసిన ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**- పవిత్ర రంజాన్ పండుగ ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలి**

**- ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు**

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి /ఉప్పల్ మార్చ్ 29(నిజం చెబుతాం) రంజాన్ పండుగ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తన స్వంత నిధులతో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్ల ఇమామ్,మోజాం లకు బట్టల పంపిణీ చేశారు.ఉప్పల్ నియోజకవర్గ ముస్లిం సోదరులు ఆనందోత్సాహాల మధ్య కుటుంబ సమేతంగా రంజాన్ పర్వదినాన్ని



జరుపుకోవాలని కోరుకుంటూ ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.